## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:**
ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly **BADAR**
Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి 6
సంచిక 20
వార్షిక చందా 575/-రూ॥

**20 మే 2021 క్రీ, శ.** **20 హిజ్రత్ 1400 హి, శ.**
**07 షవ్వాల్ 1442 హి, ఖ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُوْنُوْا قَوّٰمِيْنَ لِلّٰهِ شُهَدَآءَ بِالْقِسْطِ ۫ وَلَا يَجْرِمَنَّكُمْ شَنَاٰنُ قَوْمٍ عَلٰۤى اَلَّا تَعْدِلُوْا ؕ اِعْدِلُوْا ۟ هُوَ اَقْرَبُ لِلتَّقْوٰى ۫ وَاتَّقُوا (المائدہ:9)

అనువాదం: ఓ విశ్వాసులారా! అల్లాహ్ ఆశయము కొరకు ధృడముగా నిలువుడు. న్యాయము కొరకు సాక్షులై యుండుడు. ఒక జాతిపట్ల మీకుయున్న శత్రుత్వము వలన మీరు దానికి అన్యాయము చేయకుందురు గాకా! న్యాయము చేయుడు. అది ధర్మమునకు అత్యంత సమీపవము. అల్లాహ్‌కు బయపడుడు. (మా యిదాహ్:9)

దేవుడు గోప్యముగా ఉండడం వలనే మానవుని భాగ్యశీలత, స్వచ్ఛతలు ప్రగతి చెందును మరియు అతని ఆధ్యాత్మిక శక్తులు పవిత్రించబడి, ప్రకాశింప జేయబడును. అప్పుడే భక్తుడి ద్వారా దైవతేజస్సు వెదజల్లును.
**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

### అల్లాహ్ తాలా గొప్యముగా ఉండడంలోని ఆంతర్యము:

అల్లాహ్ తాలా చూడడానికి గోప్య స్థితిలో ఉండడంలోని ఆంతర్యమును, విజ్ఞతను విగ్రహాలను తయారు చేయువారు అర్థం చేసుకోలేదని నేను భావిస్తున్నాను. దేవుడు గోప్యంగా ఉండడం వలనే మానవుని కొరకు పరిశోధనలు, పరిశీలనలు, అన్వేషణల మార్గములు తెరువబడుతాయి. నేడు మానవుడు తెలుసుకున్నటు వంటి విజ్ఞానములు, నైపుణ్యతలు గతంలో కూడ ఉండేవి, నేడు ఉన్నాయి. కాని కొంత కాలం వరకు అవి గోప్యముగానే ఉన్నాయి. మానవుని పట్టుదల, ప్రయత్నములతో కూడిన శక్తులు తమ సామర్థ్యములను ప్రదర్శించడం వలన వాటిని సాధించగలిగాడు. ఒక నిజమైన ప్రేమికునికి తాను అమితముగా ప్రేమించే వ్యక్తి తన కన్నుల ముందు గాకుండా మరెక్కడో దూరముగా ఉన్నంత మాత్రమున వారి మధ్యలో ప్రేమాభిమానాలు తగ్గిపోవు. పైగా బాహ్యముగా వారి మధ్యలో ఏర్పడిన దూరం వారిలో ఒక విధమైన ఆత్మీయతను పుట్టించి వారి ప్రేమాభిమనాలను ఇంకా ఎక్కువ రెట్లు పెంచును. అలాంటప్పుడు ఒక విగ్రహాన్ని ముందు పెట్టుకొని దేవున్ని అన్వేషించువారు ఎప్పుడు నిజమైన, స్వచ్ఛమైన ప్రేమాభిమానాలు గలవారిగా ప్రకటించుకోగలరు. నిజానికి చూసుకున్నచో విగ్రహం ముందు ఉండడం వలన భక్తుని భక్తి శ్రద్ధలు పూర్తి స్థాయిలో పరమపవిత్రుడైన మరియు సద్గుణ ధారుడైన ఆ నిజమైన దైవం వైపు మరలిపోలేవు. మానవుడు స్వయముగా తమ భక్తిని పరిక్షించి చూసుకున్నచో అర్థమవుతుంది. ఒకవేళ అతడు ఒక అమరప్రేమికుడి వలే నడుస్తున్నప్పుడు, తిరుగుచున్నప్పుడు, కూర్చునప్పుడు నిలబడినప్పుడు, మొత్తానికి మేలుకువగా ఉన్నప్పుడు, నిద్రిస్తున్నప్పుడు, ఎక్కడ చూసిన, ఎటు చూసిన తన అభిమానుడి రూపురేఖలే కనిపించుచున్నచో, భక్తి శ్రద్ధలన్ని పూర్తి స్థాయిలో అతని వైపు కేంద్రీకృతమై ఉన్నచో అప్పుడు అతడు తనకు దేవుని పట్ల నిజమైన భక్తి ఉన్నదని, తప్పకుండా దేవుని దివ్యతేజస్సు, దైవాభిమానంలు తనలో ఉన్నాయని భావించుకోవచ్చును. కాని ఒకవేళ ఈ మాధ్యమాలు, అనుబంధాలు, ఆటంకాలు అతని భక్తి శ్రద్ధలను మనస్సులో స్థిరపడకుండా చేసినచో అతడు నిజమైన దైవ భక్తుడు కాలేదని, అతని దైవాభిమానాలు ఏమాత్రం లేవని, ఒక స్వచ్ఛమైన భక్తుడికి లభించునట్టి దివ్యతేజస్సు అతనికి లభించలేదని నేను ఖచ్చితముగా తెలుపగలను. ఇలాంటి స్థితిలోనే అనేకులు మార్గభ్రష్టత్వంను అవలంభించి దేవున్నే నిరాకరిస్తుంటారు. మూర్ఖులు తమ భక్తిని ఎన్నడు కూడ పరీక్షించి చూసుకోలేదు. ఆ భక్తి సామర్థ్యంను తెలుసుకోకుండానే దేవునిపట్ల చెడు అభిప్రాయమును ఏర్పర్చుకుంటారు. కావున నా దృష్టిలో దేవుడు గోప్యముగా ఉండడం వలనే మానవుని భాగ్యశీలత, స్వచ్ఛతలు ప్రగతి చెందును మరియు అతని ఆధ్యాత్మిక శక్తులు పవిత్రించబడి, ప్రకాశింప జేయబడును. అప్పుడే భక్తుడి ద్వారా దైవతేజస్సు వెదజల్లును. అందుకే మేము పదే పదే ప్రకటనలు చేస్తుంటాము, ప్రజలకు అనుభవాన్ని కల్పించుటకు ఆహ్వానిస్తుంటాము. కాని కొందరు మమ్ము దుకాణ దారుడంటారు, మరికొందరు మరో విధముగా పిలుస్తుంటారు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 291, ఖాదియాన్).

ఏ విధముగానైతే ఒక చక్రవర్తి చుట్టూ కాపలాదారులు ఉంటారో అదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు ప్రక్కల కూడ రక్షణ కల్పించునట్టి దేవదూతల సమూహం ఉన్నది.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు రఅద్ అధ్యాయములోని 12వ సూక్తిని లహు ముఅఖ్ఖిబాతున్ మ్మిమ్ బైని యదైహి వ మిన్ ఖల్‌ఫిహీ యహఫజూనహు మిన్ అమ్‌రిల్లాహి ని విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు: లహు ముఅఖ్ఖిబాతున్ మ్మిమ్ బైని యదైహి వ మిన్ ఖల్‌ఫిహీ అయి మలాయికతున్ యతాఖబూన అలైహి హాఫిజీన . ఇక్కడ ముఅఖ్ఖిబాత్ అనగా రక్షించడం కోసం ఒకరి తరువాత మరొకరుగా అవతరించునట్టి దేవదూతల బృంధం అని అర్థం. (ముఫ్రదాత్).

మరల ఇలా తెలిపారు: లహు అనే పదం నా దృష్టిలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉనికిని చూపిస్తుంది. అనగా ఏ విధముగానైతే ఒక చక్రవర్తి చుట్టూ కాపలాదారులు ఉంటారో అదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు ప్రక్కల కూడ రక్షణ కల్పించునట్టి దేవదూతల సమూహం ఉన్నది. ఈ భావాన్ని ఒక హదీస్ కథనము కూడ బలపరుస్తున్నది. ఈ క్రమంలోనే అబూ నయీం అద్దలాయిలూ అనే గ్రంథములో మరియు తబ్రానీ తన ముఅజమ్ కబీరలో ఈ విధముగా పొందు పరిచారు. ఆమిర్ బిన్ తుఫైల్ మరియు అర్బిద్ బిన్ ఖైస్ ఇరువురు వ్యక్తులు హుజూర్ (స) వద్దకు వచ్చారు. ఆమిర్ హుజూర్ (స)ను ఒకవేళ నేను ముసల్మానుడినైనచో తదుపరి అధికారం అనగా ఖిలాఫత్‌ను నాకు ఇవ్వగలరా? అని ప్రశ్నించారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు విధించిన ఈ నిబంధన వలన ఖిలాఫత్ నీకు గాని, నీ జాతిలో ఎవరికిగాని ఎన్నడు లభించదు అని సమాధానం ఇచ్చారు. అందుకు అతడు కోపగ్రస్తుడై మీకు గుర్తిండిపోయే అంతటి సైన్యాన్ని తీసుకవచ్చి దండయాత్ర చేస్తానని అన్నాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుడు నీకు ఆ అవకాశాన్ని కూడ కల్గించడు అని సమాధానం ఇచ్చారు. దాంతో ఇంకా ఎక్కువ ఆగ్రహానికి గురై ఇరువురు అక్కడి నుండి వెళ్ళిపోయారు.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### ముగ్గురు ప్రముఖ అనుచరుల వీరమరణం:-

(1246) హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజియల్లాహ్ అన్‌హు ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. జైద్ రజి పతాకమును తీసుకున్నారు. వారు కూడ అమరులైనారు. ఆ తరువాత జాఫర్ రజి పతాకమును తీసుకున్నారు, వారు కూడ అమరులైనారు. ఆ తరువాత అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ రజి పతాకమును తీసుకున్నారు, వారు కూడ అమరులైనారు. (హుజూర్(స)ఈ విషయాన్ని తెల్పుచున్నప్పుడు) హుజూర్ (స) పరిస్థితిని చూసినచో వారి (స) కన్నుల వెంబడి కన్నీరు కారుచుండెను. ఆ తరువాత ఖాలిద్ బిన్ వలీద్ రజి సైన్యాధికారి కాకుండానే ఆ పతాకమును తీసుకుంటారు ఫలితముగా విజయము వారికి లభించును.

హజ్రత్ సయ్యద్ జైనులాబిదీన్ వలి ఉల్లాహ్ షా రజియల్లాహ్ అన్‌హు ఈ హదీస్‌ను విశ్లేషిస్తూ ఈ విధముగా పేర్కొన్నారు. ఈ కథనము సిరియా సరిహద్దులలో జరిగిన మౌతా యుద్ధంను గూర్చి తెల్పుచున్నది. ఈ యుద్ధం కొరకు స్వతంత్ర బానిసైన హజ్రత్ జైద్‌రజి బిన్ హారిసా సైన్యాధ్యక్షులుగా నియమించబడ్డారు. ఆ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం "ఒకవేళ వారు అనగా జైద్ రజి అమరులైనచో హజ్రత్ జాఫర్ రజి సైన్యాధ్యాక్షుడిగా కొనసాగును. ఒకవేళ వారు రజికూడ అమరులైనచో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ రజి సైన్యాధ్యాక్షులుగా కొనసాగెదరు" అని తెలిపారు. ఆ యుద్ధంలో ముస్లిం సైనికులు 3000ల మంది పాల్గొనగా, శత్రువుసైన్యంలో ఒక లక్ష మంది ఉన్నారు. ఈ ముగ్గురు గొప్పవారైన, వైభవంతులైన అనుచరులు ఆ యుద్ధంలో ఒకరి తరువాత మరొకరు అమరులైనారు. చివరికి హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి నాయకత్వంలో ముసల్మానులకు విజయం చేకూరినది. పైన పేర్కొనబడిన ముగ్గురు అనుచరుల అమరత్వం గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ స్వప్నం లేదా దైవవాణిల ద్వారా తెలుసుకొని ఆ ఘటన జరుగడానికి ముందే తెలియజేశారు. ఆ స్వచ్ఛత, స్వాభిమానునలైన అనుచరరులు వీడిపోతున్నారనే బాధతో హుజూర్ (స) కన్నులలో నుండి కన్నీరు కారాయి. (సహీ బుఖారి, కితాబుల్ జనాయిజ్, సంపుటి 2, ప్రచురణ ఖాదియాన్ 2006).


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

మరి కొన్ని రోజుల తరువాత రాభోవుచున్న ఖిలాఫత్ ధినోత్సవంను పురస్కరించుకొని, మే 29, 2015నాటి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారి జుమా ప్రసంగంను పాఠకుల కొరకు ఇక్కడ అందించడం జరుగుతుంది.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ కోరినంత వరకు మీలో ప్రవక్తుత్వము స్థిరముగా నుండును. ఆ తర్వాత ప్రవక్తుత్వ పద్ధతిలో ఖిలాఫత్ (ఉత్తరాధికాధిత్వము) ఏర్పడును. అది ప్రవక్త అడుగుజాడలో కొనసాగును. దానికి స్వప్రయోజనములు యుండవు. అది ప్రవక్త కార్యమును ముందుకు కొనసాగించును. కాని కొంత కాలము తరువాత ఈ ఖిలాఫత్ అనగా పవిత్రమైన ఈ ఖిలాఫత్ అంతమగును. ఈ వరము మీతో లాక్కొనబడును. తర్వాత ప్రజలు ఇబ్బందిని ఎదుర్కొను రాజరికము ఏర్పడును. అనంతరం దానిని మించి బలవంతము చేయు రాజరికము ఏర్పడును. అనంతరం అల్లాహ్ కరుణ ఉప్పొంగును. ప్రవక్తుత్వ పద్ధతిన మరల ఖిలాఫత్ ఏర్పడును.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 6 పుట 285, ముస్నదున్నూమాన్ బిన్ బషీర్ హదీస్ 18596, ఆలముల్ కుతుబ్ బేరూత్ 1998)

ఇస్లాం చరిత్రలోని వివిధ కాలములలో జరిగిన ముస్లిం ప్రభుత్వ పాలకులు తమను తాము ఖులఫాలని పిలిపించుకొన్నట్లు మనము చూడవచ్చును. వారి స్థాయి ఖలీఫాల స్థాయి అని వారు చెప్పుకునేవారు. అయినను అధిక ముస్లిములు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత గడిచిన నలుగురు ఖలీఫాలకే పవిత్ర ఖలీఫాల స్థానమిత్తురు. వీరి కాలమే పవిత్ర ఖిలాఫత్ కాలముగా పరిగణించబడును. అనగా ఆ కాలము మార్గదర్శనము గలదై, మార్గదర్శనము వ్యాపింపజేయు కాలముగా యుండెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధముగా వ్యవస్థను నడిపించినట్లు చూచిరో అదే విధముగా నడిపించిరి. పవిత్ర ఖుర్ఆన్ బోధనల ప్రకారము నడిపించిరి. వంశపారంపర్య రాజరికము యుండక విశ్వాసుల జమాఅత్ ద్వారా వారికి ఖిలాఫత్ బాధ్యతను అల్లాహ్ తఆలా అప్పగించెను. వారు తప్ప ఇతర ఖలీఫాలు వంశపారంపర్య రాజరికమునే కొనసాగించుచుండిరి. ఇటుల ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి అక్షరాల పూర్తి అయినది. భవిష్యవాణిలో మొదటి రెండు విషయములు పూర్తి అయినప్పుడు వారు తెలిపిన తుది విషయములో కూడ మన యజమాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిన విధముగనే పూర్తి కావలసియుండెను. ఈ ప్రాపంచిక, ముస్లిముల చెడిపోయిన పరిస్థితులను చూచి, ప్రళయ దినము వరకు కొనసాగు శాసనముతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పంపిన అల్లాహ్ కరుణ ఉప్పొంగి, ప్రవక్తుత్వ విధానములో ఖిలాఫత్‌ను ఏర్పరచ వలసి యుండెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చేసిన వాగ్దానము మేరకు అల్లాహ్ తాలా తన కరుణను ఉప్పొంగించెను, మన యజమాని, నాయకుని వాక్కును పూర్తి చేయుచు మసీహ్ మౌవూద్, మహ్ది మాహూద్ ద్వారా ప్రవక్తుత్వ విధానములో ఖిలాఫత్‌ను ఏర్పరచెనని అహ్మదీయులైన మనము నమ్ముతాము. వారిని ఒక వైపు సమాజ ప్రవక్తగా అనుగ్రహించి మరో వైపు సర్వోత్తమ ఖలీఫాగా సత్కరించెను. తద్వారా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖిలాఫత్ పరంపర ఇక ముందు ప్రళయ దినము వరకు వారి సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుడు, సర్వోత్తమ ఖలీఫా ద్వారనే కొనసాగవలసి యుండెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వ విధానములో ఏర్పడు ఖిలాఫత్ గురించి గల ఈ భవిష్యవాణితో భాగము పొందుచున్నందున మనము అదృష్టవంతులము. జుమా అధ్యాయములోని సూక్తి وَّاٰخَرِيۡنَ مِنۡهُمۡ لَمَّا يَلۡحَقُوۡا بِهِمۡ ○ వివరణలో తర్వాత వచ్చే వారిని మొదటి వారితో కలిపిన వారిలో మనము యున్నాము. తమ చిరంజీవి విశ్వాసమును ఆకాశము నుండి భూమిపై తీసుకొచ్చునని (సహీ అల్ బుఖారి కితాబుత్తఫ్సీర్ సూరతుల్ జుమా బాబ్ ఖౌలుహు వఆఖరీన మిన్‌హుమ్ 4897) వారు చెప్పిన వ్యక్తిని నమ్మిన వారిలో మనందరిని చేర్పించెను. ఏ మసీహ్, మహ్దికి సలాం అందించుమని వారు చెప్పినారో (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 3 పుట 182, ముస్నద్ అబీహురైరహ్ హదీస్ 7957, ఆలముల్ కుతుబ్ బేరూత్ 1998) దాని ప్రకారము ఈ బాధ్యతను నెరవేర్చినవారిలో మనము యున్నాము. ఈ బాధ్యతను నిర్వర్తించువారిలో చేరుటకు అల్లాహ్ తఆలా మనలను అనుగ్రహించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనంతరం ఏర్పడిన ఖిలాఫత్‌ను విశ్వసించే అహ్మదియ్య జమాఅత్‌లో మనము చేరుట పూర్తిగా అల్లాహ్ అనుగ్రహమే.

కనుక అల్లాహ్ తఆలా ఈ అవతారున్ని నమ్మేవారికి తప్పనిసరి అయిన మార్పులను తమ స్థితులలో కల్పించుకొనుటను అల్లాహ్ తాలా ద్వారా కలిగిన ఈ శుభములన్నిటికి కృతజ్ఞతగా ఆశించును. అప్పుడే ఈ బైఅత్ హక్కును చెల్లించగలము.

మసీహ్ మౌవూద్, మహ్ది మాహూద్ విశ్వాసమును ఆకాశము నుండి భూమిపై తీసుకరావలసియుండెను. తనను నమ్మేవారి హృదయాలను దానితో నింపవలసి యుండెను. వారీ కార్యమును నిశ్చయముగా చేసి చూపినారని ప్రతి అహ్మదీ ఇందుకు సాక్షి. కాని ఆ విశ్వాసమును స్థిరపరచుట వారి జీవితము వరకు మాత్రమే పరిమితము కాదు. లేదా కొన్ని దశాబ్దముల వరకు మాత్రమే పరిమితం కాదు. ప్రవక్తుత్వ విధానములో ఖిలాఫత్ ఏర్పడునని శుభవార్త అందించిన తరువాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌనము పాటించిరనగా ప్రళయ దినము వరకు విశ్వాసమును భూమిపై అద్భుతముగా, గొప్పగా స్థిరపరచవలసిన అవసరము గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్అలైహిస్సలాం బైఅత్‌లో తనను తాను చేర్చు ప్రతి అహ్మదీ ఈ విశ్వాసమును తమ హృదయములలో సదా స్థిరపరచుకొనుట కర్తవ్యము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరువాత వారి పద్ధతిన కొనసాగుచున్న ఖిలాఫత్‌తో బంధము ఏర్పరచుకొని ఆ విశ్వాసమునకు ప్రతిరూపమై దానిని ప్రపంచ కోణములకు అందించుట నమ్మేవారి బాధ్యత. అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తాను ఈ ప్రపంచమును వీడు బాధాకరమైన వార్త జమాఅత్‌నకు అందించుచు ఇట్లు శుభవార్త కూడ అందించిరి. “వ్యితిరేకుల రెండు అసత్య సంతోషములను నిర్వీర్యము చేయుటకు ఆది నుండి రెండు శక్తులను చూపుట అల్లాహ్ తఆలా సాంప్రదాయము. ఇప్పుడు అల్లాహ్ తఆలా తన ప్రాచీన పద్ధతిని వీడుట అసాధ్యము”. ఇట్లనిరి. “కనుక మీరు ద్వితీయ శక్తిని కూడ చూడుట అనివార్యము. దాని రాక మీకు మేలు కలిగించును. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయ దినము వరకు అది అంతము కాదు”.

(రిసాలా అల్‌వసియ్యత్ – రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 305)

విశ్వాసమును భూమిపై స్థిరపరచుటకు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరువాత ఈ ద్వితీయ శక్తిని జారీ చేసెను. ధర్మము ప్రపంచము నుండి మరల అంతమైనదని వ్యతిరేకులు ఆనందపడుట అల్లాహ్ తఆలాకు ఇష్టము లేదు. షైతాన్ నిరాటంకంగా సంహరించుట అల్లాహ్ తఆలాకు ఇష్టము లేదు. అసత్య సంతోషములను అల్లాహ్ తఆలా రూపుమాపును. ఇందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరువాత జారీ అయిన ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా విశ్వాసమును స్థిరపరచును. ఈ విశ్వాసమును ప్రపంచములో స్థిరపరచుటకు ఖిలాఫత్ సహాయకులుగా ఈ వ్యవస్థతో ముడిపడియున్నామని ప్రకటించువారి బాధ్యత. మనము మన విశ్వాసమును కూడ రక్షించుకోవలెను, ఇతరులకు కూడ విశ్వాస కాంతిని స్పష్టము చేయాలని తమ బైఅత్ ప్రతిజ్ఞను దృష్టియందుంచుకొని దృఢమైన సంకల్పము చేయవలసిన అవసరమున్నది. తాను రెండు రెండు శక్తులను ప్రదర్శించుట అల్లాహ్ తఆలా ప్రాచీన సాంప్రదాయమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి. ఈ ద్వితీయ శక్తి ఖిలాఫత్ వ్యవస్థ అని మనము బాగుగా ఎరుగుదుము. కనుక ఖిలాఫత్ వ్యవస్థకు ధార్మిక అభివృద్ధితో దృఢమైన సంబంధము గలదు. ఇది ఇస్లామీయ శాసనములో ఒక ముఖ్యమైన భాగము. ధార్మిక అభివృద్ధి ఖిలాఫత్ లేనిదే కానేకాదు. జమాఅత్ ఐక్యత ఖిలాఫత్ లేనిదే నిలువలేదు. ఖిలాఫత్‌తో సంబంధమున్న మనలోని ప్రతి ఒక్కరికి ఖిలాఫత్ కొనసాగుట విశ్వాసములోని భాగమను విషయము అల్లాహ్ తఆలా కృపానుసారము తెలుసు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు పరమపదించినప్పుడు కుట్రను లేవనెత్తిన వారి మాటలను ఖండించినవారు కూడ ఈ విషయమును బాగుగా తెలిసియుండిరి. మనలో ఖిలాఫత్ వ్యవస్థ లేనిచో మన విశ్వాసము కొనసాగలేదని వారికి తెలిసియుండెను. అల్లాహ్‌కు కృతజ్ఞతలు ఎందుకనగా వారి త్యాగముల వలన, విశ్వాసములో వారికి గల దృఢత్వము వలన ఆ మహానుల సంతానమైన మనలోని అధికులు ఖిలాఫత్ వ్యవస్థతో ప్రయోజనము పొందుచున్నాము. ఈ విషయములో అందరి కంటే ఎక్కువ ప్రయత్నము, త్యాగము హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్‌హు చేసిరి. ఆరోపితులు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్‌హుపై పెద్ద పెద్ద ఆరోపణలు చేసినారు. ఖిలాఫత్ వ్యవస్థను రక్షించుటకు వారి హృదయములో గల స్థితికి ఒక ఉదాహరణను నేను హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి) పదములలోనే మీకు తెలిపెదను. ఎందుకనగా ఇది కూడ చరిత్రలోని భాగము. పీడనముల నుండి దూరముండుటకు మనము చరిత్రను కూడ తిరగవేయవలెను. ఇదే విధముగా విశ్వాసము కూడ దృఢమగును.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి) ఇట్లనిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్‌అవ్వల్ (రజి) మృతి చెందిన గృహములోని ఆ గదికి నేను మౌల్వీ ముహమ్మద్ అలీగారిని పిలిచి, ఇట్లన్నాను. ఖిలాఫత్ అవసరమా! అవసరము లేదా! అను విషయములో ఎలాంటి వివాదము చేయకండి. (10వ పేజిలో చదువుము).

# జుమా ప్రసంగము

ఈ రోజు నేను హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహు తాలా అన్హు గారి ప్రస్తావనను ప్రారంభించెదను. హజ్రత్ ఉమర్ రజి బనూ అద్ది బిన్ కఅబ్ బిన్ లూవ తెగకు చెందినవారు. వారి రజి తండ్రి పేరు ఖత్తాబ్ బిన్ నఫీల్ కాగా, వారి తల్లిపేరు హంతమా బిన్ హాషిమ్ అని ఒక కథనములో పేర్కొనడం జరిగింది. అలా వారి రజి తల్లి గారు అబూజహల్ యొక్క పిన్నాన కూతురు అవుతుంది.

హజ్రత్ ఉమర్ రజి ఫుజ్జార్ అనే ఒక గొప్ప యుద్ధం జరగడానికి నాలుగు సంవత్సరాల ముందు జన్మించినట్లు గలదు. మరొక కథనము మేరకు ఫుజ్జార్ అనే గొప్ప యుద్ధం జరిగిన 4 సంవత్సరాల తరువాత జన్మించినట్లు పేర్కొనబడింది.

ఈ క్రమంలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ రజికు ఫారూఖ్ అనే బిరుదుతో సత్కరించారు. ఎందుకనగా వారి వలన ఇస్లాంకు పటిష్టత ఏర్పడింది. సత్యం అసత్యాల మధ్య తేడా స్పష్టముగా బహిర్గతమైనది.

హజ్రత్ ఉమర్ రజి ఎత్తుగా, బలముగా ఉండేవారు. తల ముందు భాగంలో వెంట్రుకలు తక్కువగా ఉండేవి. ఎరుపు రంగులో ఉండేవారు, మీసాలు ఒత్తుగా, చివరిలో ఎరుపు రంగును తలపించునట్లు ఉండేవి. వారి చెంపలు పలుచగా, తెలికగా ఉండేవి

గుర్రపు స్వారీలు, మల్ల యుద్ధాలంటే హజ్రత్ ఉమర్ రజికు చాలా ఇష్టం. అకాజ్ జాతరలో నిర్వహించే మల్లయుద్ధపు పోటిలో ప్రతి సంవత్సరం హజ్రత్ ఉమర్ రజియే గెలిచేవారు. అరబ్ సాంప్రదాయం మేరకు హజ్రత్ ఉమర్‌రజి యుక్తవయస్సు వరకు వారి తండ్రిగారి ఒంటెలను మేపుకొచ్చే వారు.

హజ్రత్ ఉమర్ రజి గౌరవప్రదమైన ఖురైష్ కుంటుంబానికి చెందినవారు. ఇస్లాంకు పూర్వం వారు ఖురైష్‌ల రాయబారపు బాధ్యతలను నిర్వహించేవారు. ఖురైష్‌ల ఆచార వ్యవహారాల మేరకు ఖురైష్‌లలో పరస్పరం గాని, లేదా ఖురైష్‌లకు ఇతరులకు యుద్ధము జరిగినప్పుడు ఖురైష్‌లు హజ్రత్ ఉమర్ రజిను రాయబారిగా పంపించేవారు.

హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించుటకు ఒక రోజు ముందు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దుఆ చేశారు. అల్లాహుమ్మ అయ్యదిల్ ఇస్లామా బి అపబ్బి ర్రజులైని ఇలైక ఉమరబ్‌నిల్ ఖత్తాబ్ అవ్ అమరిబ్‌ని హిష్షామ్. అనగా ఓ అల్లాహ్! ఈ ఇరువురిలో ఎవరైతే నీకు చాలా ఎక్కువ ప్రీతి పాత్రులో వారి ద్వారా ఇస్లాంకు సహాకారాన్ని అందించుము.

హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించినప్పుడు వారికి 33 సంవత్సరాల వయస్సు గలదు. పైగా వారు బనూ అద్ది తెగకు నాయకులుగా వ్యవహరిస్తున్నారు.

హజ్రత్ ఉమర్ రజి దారే అర్కమ్‌లో ఇస్లాంను స్వీకరించినట్టి చివరి వ్యక్తి. వారు నబ్వీ 6వ సంవత్సరం యొక్క చివరి మాసంలో విశ్వసించారు. అప్పటి వరకు మక్కాలో ముస్లిం పురుషుల సంఖ్య 40కి చేరుకున్నది.

ఇప్పుడు నేను కొంత మంది మృతుల విశిష్టతలను తెలియజేసి వారి జనాజ నమాజ్‌ను చదువించెదను. అందరి కన్న ముందుగా అహ్మద్ ముహమ్మద్ ఉస్మాన్ షబూతి గారి ప్రస్తావన చేయుదును. వీరు యమన్‌కు చెందిన ముహమ్మద్ ఉస్మాన్ షబూతి గారి కుమారులు. ఎప్రిల్ 9, 2021వ తేదిన 87 సంవత్సరాల వయస్సులో ఈజిప్ట్‌లో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 23 ఏప్రిల్ 2021, (23 షహాదత్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

ఈ రోజు నేను హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహు తాలా అన్హు గారి ప్రస్తావనను ప్రారంభించెదను. హజ్రత్ ఉమర్ రజి బనూ అద్ది బిన్ కఅబ్ బిన్ లూవ తెగకు చెందినవారు. వారి రజి తండ్రి పేరు ఖత్తాబ్ బిన్ నఫీల్ కాగా, వారి తల్లిపేరు హంతమా బిన్ హాషిమ్ అని ఒక కథనములో పేర్కొనడం జరిగింది. అలా వారి రజి తల్లి గారు అబూజహల్ యొక్క పిన్నాన కూతురు అవుతుంది. మరొక కథనము ప్రకారం హజ్రత్ ఉమర్ తల్లి పేరు హంతమా బిన్ హష్షామ్ అని పేర్కొనబడింది. మొత్తానికి అబూజహల్ పిన్నాన్న కూతురు అనే కథనం మాత్రం ఎక్కువగా ఆమోధయోగ్యముగా లేదు. అబూఉమర్ రజి మాత్రం ఎవరైతే హంతమాను అబూజహల్ సోదరి అని అంటారో వారు పొరపాటు పడినట్లే అని తెలిపారు. ఒకవేళ సోదరి అయినచో అబూజహల్ మరియు హారిస్‌ల సోదరి అవుతుంది. కాని వాస్తవానికి ఇది కూడ సరికాదు. వారు ఆ ఇరువురి పిన్నాన్నల కూతురు గాని, స్వంత చెల్లలు మాత్రం కాదు. వారి తండ్రి పేరు హాషిమ్.

(అల్ అసాబతు ఫిత్తమీజు స్సహాబ, సంపుటి 4, పుట 484, ఉమర్ బిన్ ఖత్తాబ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005)( ఉసదుల్ ఘాబతు సంపుట 4, పుట 138, ఉమర్ బిన్ ఖత్తాబ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

హజ్రత్ ఉమర్ రజి జన్మించిన సంవత్సం విషయంలో అనేక కథనాలు గలవు. వాటి ద్వారా చూసినచో హజ్రత్ ఉమర్ రజి జన్మ సంవత్సరం వేరు వేరుగా అనిపిస్తుంది. ఈ క్రమంలోనే ఒక కథనము ప్రకారం చూసినచో హజ్రత్ ఉమర్ రజి ఫుజ్జార్ అనే ఒక గొప్ప యుద్ధం జరగడానికి నాలుగు సంవత్సరాల ముందు జన్మించినట్లు గలదు. మరొక కథనము మేరకు ఫుజ్జార్ అనే గొప్ప యుద్ధం జరిగిన 4 సంవత్సరాల తరువాత జన్మించినట్లు పేర్కొనబడింది. ఈ యుద్ధాన్ని ఫుజ్జార్ యుద్ధమని ఎందుకు అంటారనగా, ఆ యుద్ధం నిషేదిత మాసంలో జరిగింది. కావున దీనిని చాలా తప్పుడు మరియు దుశ్చర్యగా భావిస్తుంటారు. ఈ యుద్ధం నాలుగు స్థాయిలలో జరిగింది. ఆ నాలుగవ స్థాయి యుద్ధాన్నే అల్ ఫుజ్జారుల్ అజీమ్ అనగా గొప్ప ఫుజ్జార్ యుద్ధం అని, అదే విధముగా అల్ ఫుజ్జారుల్ అజముల్ ఆఖిర్ అనగా చివరి గొప్ప ఫుజ్జార్ యుద్ధం అని పిలుచుకునేవారు. ఈ యుద్ధం ఖురైష్‌లు మరియు బనూ కనాన మరియు హవాజిన్ తెగల మధ్యన సంభవించినది. మరొక కథనము ప్రకారం హజ్రత్ ఉమర్ రజి ఎనుగుల యుద్ధం తరువాత 13 సంవత్సరాలకు మక్కా నగరంలో జన్మించినట్లు గలదు.

(తారీఖస్త్ర దమిష్కస్ లి ఇబ్నే అసాకిర్ సంపుటి 47, పుట 45, ఉమర్ బిన్ ఖత్తాబ్ ప్రచురణ దారుల్ అహయా అత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ 2001) (అల్ అసాబ ఫిత్తమీజుస్సహాబ సంపుటి 4, పుట 484, ఉమర్ బిన్ ఖత్తాబ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005)( ఇట్లిస్ సీరతున్నబవి సల్లల్లాహు అలైహి వసల్లం పుట 102, ప్రచురణ దారుస్సలాము రియాజ్ 1424హి).

ఈ ఎనుగుల యుద్ధం 570వ సంవత్సరంలో జరిగింది. ఈ ప్రకారముగా 13 సంవత్సరాల తరువాత చూసుకున్నచో అనగా 583వ సంవత్సరం అవుతుంది. మరొక కథనము ప్రకారము హజ్రత్ ఉమర్ రజి నబ్వీ6వ సంవత్సరంలో 26 సంవత్సరాల వయస్సులో ఇస్లాంను స్వీకరించారని గలదు. ( అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 204, ఇస్లాం ఉమర్ రజియల్లాహ్ అన్హు, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)(( ఇట్లిస్ సీరతున్నబవి సల్లల్లాహు అలైహి వసల్లం పుట 75, ప్రచురణ దారుస్సలాము రియాజ్ 1424హి).

అలా చూసినచో నబ్వీ 6వ సంవత్సరం 616వ సంవత్సరం అవుతుంది. ఒకవేళ అప్పటికి హజ్రత్ ఉమర్ 26 సంవత్సరాల వయస్సుకు చేరకున్నారు అని భావించినచో ఈ ప్రకారముగా వారు 590వ సంవత్సరంలో జన్మించినట్లవుతుంది. నాలుగవ కథనము ఏమిటనగా, హజ్రత్ ఉమర్ రజి ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం 21 సంవత్సరాల వయస్సుకు చేరుకున్న తరువాత జన్మించారని గలదు. (తారీఖుల్ ఖమీస్ ఫి అహ్‌వాలి అన్‌పుసి నఫీసు భాగం 1, పుట 259, విలాదతు ఉమర్ రజి, మోసస్సతు షఅబాన్ బెహ్‌రూత్).

మొత్తానికి ఈ విభిన్న కథనాలన్నింటిని పరిశీలించి చూసినచో హజ్రత్ ఉమర్‌రజి 21 నుండి 26 సంవత్సరాల వయస్సులో ఇస్లాంను స్వీకరించారని తెలుస్తుంది.

హజ్రత్ ఉమర్ రజిఅబూ హఫ్స్ అనే పేరుతోకూడ పిలువబడేవారు.(అల్ అసాబ ఫిత్తమీజుస్సహాబ సంపుటి 4, పుట 484, ఉమర్ బిన్ ఖత్తాబ్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005).

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధం రోజున " బనూ హాషిమ్ మరియు ఇతర తెగలకు చెందిన కొందరు వ్యక్తులు ఒత్తిడి మేరకు ఖురైష్‌లతో పాటు యుద్ధంలో పాల్గొన్నారు కాని వాస్తవానికి వారికి మనతో యుద్ధం చేయాలనే ఆలోచనయే లేదని నాకు తెలిసినది. కావున మీలో ఎవరికైన బనూ హాషిమ్ తెగవారు ఎదురు పడినచో వారిని మీరు హతమార్చకండి. అదే విధముగా అబూ బఖ్తరీ తెగవారు ఎదరు పడిన వారిని కూడ హతమార్చకండి. అదే విధముగా ఎవరికైన అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ ఎదురుపడిన వారిని కూడ హతమార్చకండి. ఎందుకనగా వీరందరు తప్పని పరిస్థితులలో ఖురైష్‌ల ఒత్తిడి మేరకు ఇక్కడికి వచ్చారు" అని సూచించారు.

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ అబూ హుజైఫా రజి బిన్ ఉత్బా ఆ సమయంలో "మేము మా తండ్రులను, కుమారులను, సోదరులను, బంధువులను హతమార్చుకోవాలి గాని అబ్బాస్‌ను మాత్రం వదిలి వేయాలా?. దేవుని ప్రమాణం! ఒకవేళ నాకు అబ్బాస్ ఎదురుపడినచో నేను తప్పకుండా అతనిని నా ఖడ్గంతో హతమార్చెదను" అని అన్నారు. మరల కథకుడు ఇలా తెలిపారు: ఈ విషయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగానే హుజూర్ (స) హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజితో ఇలా అన్నారు: ఓ అబూ హఫ్స్!. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. దేవుని ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మొదటిసారిగా నన్ను అబూ హఫ్స్ అని పిలిచారు. హుజూర్ (స) ఉమర్ రజితో " దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పిన్నాన ముఖముపై ఖడ్గంతో దాడి చేయుదురా? అని అడుగగా, అందుకు హజ్రత్ ఉమర్ రజి ఓ రసూలుల్లాహ్ ! సల్లల్లాహు అలైహి వసల్లం మీరు నాకు అనుమతించినచో ఇలా ఎవరైతే అన్నారో వారిని నేను హతమార్చెదను. దేవుని ప్రమాణం, బహుశా అతడు అనగా అబూ హుజైఫా దాంబికత్వంను ప్రదర్శించుచున్నాడు కావచ్చును అని విన్నవించుకున్నారు. ఆ తరువాత హజ్రత్ అబూ హుజైఫా రజి ఇలా అన్నారు. ఆ రోజు నేను పలికిన ఆ ఒక్క మాట ద్వారా నాకు మనశ్శాంతియే లేకుండా పోయింది. బహుశా నా అమతర్వంతోనే ఆ మాటకు ప్రతీకారం చెల్లించినట్లు అవుతుందని పదే పదే భయపడుతుండే వాడిని. మొత్తానికి అబూ హుజైఫా రజి యమామ యుద్ధంలో వీరమరణంను పొందారు. (సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 429, బాబ్ ఘజ్వా బదర్, .... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

హజ్రత్ ఆయిషా రజి ఇలా ఉల్లేఖించారు. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ రజికు ఫారూఖ్ అనే బిరుదుతో సత్కరించారు.(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 4, పుట 143, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూ౦ లిబ్నాన్ )

ఈ భిరుదు ఇవ్వడానికి గల కారణంను చూసినచో మనకు ఈ క్రింది కథనాలు లభిస్తుంటాయి. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి హజ్రత్ ఉమర్ రజితో మీకు ఫారూఖ్ అనే బిరుదు ఎలా ప్రధానం చేయబడిందని ప్రశ్నించగా, వారు రజి ఇలా సమాధానం ఇచ్చారు. హజ్రత్ హంజా రజి నా కన్న మూడు రోజుల ముందు ఇస్లాంను స్వీకరించారు. నేను అనుకోకుండా మస్జిద్ హరమ్‌లోకి ప్రవేశిస్తున్న సమయంలో అబూజహల్ ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషిస్తూ వేగంగా హుజూర్(స) వద్దకు చేరుకోసాగెను. అప్పుడు నేను అక్కడ జరిగిన విషయాలన్నింటిని హజ్రత్ హంజా రజికు తెలియపరిచాను. ఈ విషయాలు హజ్రత్ హంజా రజికు తెలియగానే వారు వెంటనే తమ విల్లును చేతపట్టుకొని ఖానా కాబా వద్దకు చేరుకొని అబూజహల్ కూర్చొని ఉన్న ఖురైష్‌ల బృందం ముందు తమ విల్లును ఆసరగా చేసుకొని నిలబడి, అబూ జహల్‌ను కన్నులు ఆర్పకుండా చూడసాగారు. వారి ముఖములో ఉన్న కోపాన్ని గ్రహించిన అబూజహల్ వెంటనే ఓ అబూ అమ్మారా! ( ఇది హజ్రత్ హంజా రజిమరొక పేరు) ఏం జరిగింది? అని అడిగాడు. ఆ ప్రశ్న అడుగగానే హజ్రత్ హంజా రజి తన విల్లును తీసుకొని అబూజహల్ చెంపపై గట్టిగా కొట్టాడు. ఫలితముగా చెంప కోసుకపోయి, రక్తం కారసాగింది. హజ్రత్ హంజా రజికు ఉన్నటు వంటి  కోపాన్ని చూసి ఖురైష్‌లు వెంటనే ఆ తగాదను సద్దుమణిగింపజేశారు.

హజ్రత్ ఉమర్ రజి మరల వారు ఇలా అన్నారు. అక్కడ ఏం జరిగిందో నేను చూడలేదు కాని ఇలా జరిగిందనే విషయం నాకు తెలిసింది. ఆ తరువాత ఈ ఘటన జరిగిన మూడవ రోజు నేను బయటకు వెళ్ళుచుండగా, దారిలో నాకు బనూ మఖ్జూమ్‌కు చెందిన ఒక వ్యక్తి ఎదురైనాడు. నేను అతనితో నీవు నీ తాత ముత్తాల మతాన్ని వదిలివేసి ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మతమును స్వీకరించావని విన్నాను అని అనగా, అందుకు అతడు, ఒకవేళ నేను స్వీకరించినచో అందులో గొప్ప విషయమేమున్నది?. నాపై కన్న నీకు ఎక్కువ అధికారాలు ఉన్నటు వంటి వారు కూడ స్వీకరించారు కదా! అని సమాధానం ఇచ్చాడు. అందుకు నేను అనగా హజ్రత్ ఉమర్ రజి అతనిని  వారు ఎవరు? అని ప్రశ్నించగా, అతడు వారు మీ సోదరి మరియు మీ సోదరి భర్త అని సమాధానం ఇచ్చాడు. అతని సమాధానం విన్న వెంటనే నేను నా సోదరి ఇంటికి వెళ్ళగా, వారి తలుపులు మూసి ఉన్నాయి. కాని లోపల నుండి ఏవో చదువుచున్న శబ్దాలు వినిపించ సాగాయి. నా కోసం తలుపులు తీయగా, నేను ఇంట్లోకి ప్రవేశించాను. ఆపై వారితో నేను మీ గురించి ఏమి వింటున్నాను? అని ప్రశ్నించగా, అందుకు వారు నీవు మా గురించి ఏమి విన్నావు? అని తిరిగి ప్రశ్నించారు. ఈ క్రమంలోనే మాట మాట  పెరిగిపోయింది, కోపంతో నేను మా బావా తలవెంట్రుకలను పట్టుకొని కొట్టగా వారి తల నుండి రక్తం కారసాగింది. అంతలోనే నా సోదరి లేచి నా వద్దకు వచ్చి నా తలను పట్టుకొని నీ కోరికను భిన్నముగా జరిగింది. అనగా మేము ఇస్లాంను స్వీకరించడం అనేది నీ ఇష్టానికి వ్యతిరేకముగా జరిగింది అని సమాధానం ఇచ్చినది. మొత్తానికి ఇతర కథనాలలో వారి సోదరి కూడ గాయపడినట్లు పేర్కొనడం జరిగింది.

హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు. నేను  మా బావగారి రక్తాన్ని చూసే సరికి  లేదా బహుశా సోదరిదై ఉండవచ్చును. ఆ సమయంలో నాకు సిగ్గు వేసింది. ఫలితముగా నేను నిచ్చేష్టుడిగా కూర్చుండి పోయాను. ఆ తరువాత నాకు ఆ పుస్తకాన్ని చూపించమని కోరాను. అందుకు నా సోదరి దానిని పరిశుభ్రముగా ఉన్నవారు మాత్రమే ముట్టుకుంటారు. ఒకవేళ నీకు చూడాలని ఉన్నట్లైయితే ముందుగా నీవు వెళ్ళి స్నానం చేసిరా అనిఅన్నది. అందుకు నేను వెంటనే స్నానం చేసి వచ్చాను, ఆపై కూర్చున్నాను. అప్పుడు వారు నా ముందుకు ఆ ప్రతులను తీసుకవచ్చారు. అందులో ప్రారంభంలోనే బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం అని లిఖించి ఉన్నది. దానిని చూసి ఈ పేరు చాలా పవిత్రమైనది, పరిశుద్ధమైనది కదా! అని అన్నాను. ఆ తరువాత చూడగా తాహా మా అంజల్‌నా అలైకల్ ఖుర్‌ఆన లి తష్‌ఖా....నుండి లహుల్ అస్మాహుల్  హుస్నా వరకు అనగా తాహా ఆధ్యాయములోని 2 నుండి 9 వరకు సూక్తులు గలవు.  మరల ఇలా అన్నారు. నా మనస్సులో ఆ గ్రంథపు గొప్పతనం, వైభము స్థిరపడిపోయాయి. ఖురైష్‌లు దీని నుండే పారిపోవుచున్నారా? అని నేను ఆలోచించ సాగాను. అలా నేను ఇస్లాంను స్వీకరించాను. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కడ ఉన్నారు? అని అడిగి తెలుసుకోగా, హుజూర్ (స) దారే అర్ఖమ్‌లో ఉన్నారని నా సోదరి నాకు తెలిపినది. నేను అక్కడికి చేరుకొని తలుపును తట్టాను. అక్కడ ఉన్నటువంటి అనుచరులు ఏకమైనారు. వారిని చూసి మీకు ఏమైంది? అని హజ్రత్ హంజా రజి అనుచరులను అడుగగా, అనుచరులు ఉమర్ రజి వచ్చాడు అని విన్నవించుకున్నారు. అందుకు హజ్రత్ హంజా రజి ఉమర్ రజిఅయితే ఏమైంది? గుమ్మం ముందు నిలబడి యున్నచో తలుపులు తెరువండి. ఒకవేళ సదుద్దేశంతో వచ్చినచో మనం అతనిని గౌరవిద్దాము, కాని చెడు ఉద్దేశంతో వచ్చినచో మనం అతనిని హత్య చేద్దాం ముందు తలుపులు తీయండి అని అన్నారు. ఈ మాటలను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ విన్నారు. హుజూర్ (స) బయటికి రాగానే హజ్రత్ ఉమర్ రజి కల్మే షహాదత్‌ను చదివినాడు. అందుకు అక్కడ ఉన్నటు వంటి అనుచరులు గట్టిగా అల్లాహ్ అక్బర్ అని నినాదించారు. ఆ నినాదాలు మక్కావారు కూడ విన్నారు. ఓ రసూలుల్లాహ్! మనం సత్యవంతులము కాదా? అని నేను అడిగాను. అనగా హజ్రత్ ఉమర్ రజి ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఓ రసూలుల్లాహ్!  మనం సత్యవంతులంకాదా?  అని విన్నవించుకున్నారు. అందుకు హుజూర్ (స) ఎందుకు కాదు? అని సమాధానం ఇచ్చారు. అందుకు నేను, అలా అయినచో ఈ చాటు తనం ఎందుకు?. మనం మన ధర్మాన్ని ఎందుకు దాచి పెట్టుచున్నాము? అని విన్నవించుకోగా, ఆ తరువాత హుజూర్ (స), అనుచరులు అందరం కలసి రెండు వరసలలో బయటికి వచ్చాము. ఒక వరుసలో నేను ఉండగా, మరొక వరుసలో హజ్రత్ హంజారజి ఉన్నారు. అలా మేము మస్జిద్ హరామ్‌లోకి ప్రవేశించాము. అక్కడ ఖురైష్‌లు నన్ను మరియు హజ్రత్ హంజా రజిను చూడగా, వారికి చాలా దు:ఖము, బాధ కలిగినాయి. ఇలాంటి బాధలు వారికి గతంలో ఎన్నడు కలుగలేదు. ఈ క్రమంలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు ఫారూఖ్ అనే బిరుదును సత్కరించారు. ఎందుకనగా ఇస్లాంకు పటిష్టత ఏర్పడింది. సత్యం అసత్యాల మధ్య తేడా స్పష్టముగా బహిర్గతమైనది. (తారీఖుల్ ఖులాఫా, సేకరణ జలాలొద్దీన్ అబ్దుర్రహ్మాన్ బిన్  అబీ బకర్  అస్సుయూతి పుట 91-92, ప్రచురణ దారుల్ కుతుబుల్ అరబి బెహ్‌రూత్ లిబ్నాన్ 1999).

అయ్యూబ్ బిన్ మూసా ఇలా ఉల్లేఖించారు.  రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. నిశ్చయముగా అల్లాహ్ సత్యాన్ని ఉమర్ రజిమనస్సు మరియు నోటిపై స్థిరపర్చినాడు. పైగా అతడు ఫారూఖ్. ఎందుకనగా అల్లాహ్ తాలా వారి ద్వారా సత్యం మరియు అసత్యంల మధ్య గల వ్యత్యాసంను బహిర్గత పర్చినాడు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 4, పుట 143, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్).

హజ్రత్ ఉమర్ రజి ఎత్తుగా, బలముగా ఉండేవారు. తల ముందు భాగంలో వెంట్రుకలు తక్కువగా ఉండేవి. ఎరుపు రంగులో ఉండేవారు, మీసాలు ఒత్తుగా, చివరిలో ఎరుపు రంగును తలపించునట్లు ఉండేవి. వారి చెంపలు పలుచగా, తెలికగా ఉండేవి. (అల్ అసాబ ఫిత్తమీజిస్సహాబ సంపుటి 4, పుట 484, ఉమర్ బిన్ ఖత్తాబ్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005).

మూర్ఖుత్వ కాలంలో హజ్రత్ ఉమర్ రజి కార్యకలాపాలను గూర్చి  మనకు ఈ క్రింది కథనాలు తెల్పుచున్నాయి. గుర్రపు స్వారీలు, మల్ల యుద్ధాలంటే హజ్రత్ ఉమర్ రజికు చాలా ఇష్టం. అకాజ్ జాతరలో నిర్వహించే మల్లయుద్ధపు పోటిలో ప్రతి సంవత్సరం హజ్రత్ ఉమర్ రజియే గెలిచేవారు. అరబ్ సాంప్రదాయం మేరకు హజ్రత్ ఉమర్‌రజి యుక్తవయస్సు వరకు వారి తండ్రిగారి ఒంటెలను మేపుకొచ్చే వారు. ( సేకరణ: సయ్యదినా హజ్రత్ ఫారూఖ్ అఅజమ్ రజి సేకరణ ముహమ్మద్ హుస్సేన్ హైకల్, (అనువాదం) పుట 51-52, ప్రచురణ ఇస్లామీ కుతుబ్ ఖానా లాహొర్).

ఇస్లాంకు పూర్వం అరబ్‌లో చదవడం, వ్రాయడం వంటి ఆచారాలు ఉండేవి కావు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించునాటికి ఖురైష్ తెగలో కేవలం 17 మందికి మాత్రమే చదవడం, వ్రాయడం వచ్చును. హజ్రత్ ఉమర్ రజి కూడ ఆ సమయంలో, ఆకాలంలో చదవడం, వ్రాయడం నేర్చుకున్నారు. (సీరస్సుహాబ, సంపుటి 1, పుట 133, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి 2004)

హజ్రత్ ఉమర్ రజి గౌరవప్రదమైన ఖురైష్ కుంటుంబానికి చెందినవారు. ఇస్లాంకు పూర్వం వారు ఖురైష్‌ల రాయబారపు బాధ్యతలను నిర్వహించేవారు. ఖురైష్‌ల ఆచార వ్యవహారాల మేరకు ఖురైష్‌లలో పరస్పరం గాని, లేదా ఖురైష్‌లకు ఇతరులకు యుద్ధము జరిగినప్పుడు ఖురైష్‌లు హజ్రత్ ఉమర్ రజిను రాయబారిగా పంపించేవారు. (ఉసదుల్ ఘాబా, ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 3, పుట 642, ఉమర్ బిన్ ఖత్తాబ్, ప్రచురణ దారుల్ ఫికర్ బెహ్రూత్ 2003)

ఎబిసీనియా వైపు ముసల్మానులు ప్రస్థానం చేయుచున్న తరుణంలో హజ్రత్ ఉమర్ రజిఇస్లాంను స్వీకరించకున్నను, పైగా కఠిన స్వభావం కల్గి ఉన్నప్పటికి వారికి పరిచయం ఉన్న వ్యక్తులు ప్రస్థానం చేస్తున్నారని తెలుసుకొని చూపించిన ఆధారణ ఎంతో ఉద్వేగ భరితమైనది. ఈ విషయమును గూర్చి హజ్రత్ ఉమ్మే అబ్దుల్లాహ్ బిన్త్ అబూ అష్మా ఇలా తెలిపారు. దేవుని ప్రమాణం! మేము ఎబిసీనియా వైపు ప్రస్థానానికి సిద్ధమవుచున్న తరుణంలో నా భర్త ఆమిర్ బిన్ రబీఅ ఏదో పనిపై బయటికి వెళ్ళాడు. ఆ తరుణంలోనే హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి వచ్చి మా వద్ద నిలిచున్నాడు. అప్పటికి వారు విగ్రహారాధకులుగానే ఉన్నారు, వారి వైపు నుండి మాకు రకరకాల బాధలు, ఇబ్బందులు ఎదురయ్యేవి. మరల వారు ఇలా తెలిపారు. ఉమర్ రజి నాతో "ఓ ఉమ్మే అబ్దుల్లాహ్! మీరు ఎక్కడికో వెళ్ళుచున్నట్లున్నారు" అని అడుగగా, అందుకు నేను అవును , దేవుని ప్రమాణం! మేము తప్పకుండా దేవుని భూభాగంలోకి వెళ్ళుతున్నాము. దేవుని ఈ భూభాగం చాలా విశాలముగా ఉన్నది, కావున ప్రశాంతమైన ప్రాంతాన్ని వెదుకుతూ వెళ్ళుచున్నాము. మీరు మమ్ములను చాలా బాధిస్తున్నారు. మాపై దౌర్జన్యం చేస్తున్నారు, కాని నేడు అల్లాహ్ తాలా మాకు వాటి నుండి మోక్షమార్గాన్ని చూపించాడు" అని సమాధానం ఇచ్చాను. అందుకు హజ్రత్ ఉమర్ రజి " అల్లాహ్ మీకు తోడుగా ఉండును గాక! అని దీవించారు" అని ఉమ్మే అబ్దుల్లాహ్ తెల్పినది. ఉమ్మే అబ్దుల్లాహ్ మరల ఇలా తెలిపారు. గతంలో వారు ఇంత ఉద్వేగానికి గురికావడంను నేను ఎన్నడు చూడలేదు. ఆ తరువాత ఉమర్‌రజి అక్కడి నుండి వెళ్ళిపోయాడు. బహుశా మేము వెళ్ళుచున్నందుకు అతనికి బాధకల్గి ఉంటుంది. ఉమ్మే అబ్దుల్లాహ్ మరల ఇలా తెలిపారు. అంతలోనే ఆమిర్ బిన్ రబీయా తన పనిని ముగించుకొని తిరిగి వచ్చాడు. అప్పుడు నేను వారితో ఇలా అన్నాను. ఓ అబ్దుల్లాహ్! బహుశా నీవు ఉమర్ రజిపరిస్థితిని, మన కోసం అతనిలో ఉన్నట్లు వంటి బాధ మరియు దు:ఖమును చూసినచో బాగుండేది. అందుకు ఆమిర్ బిన్ రబీఅ వారు మన బాధలను చూసి ఇస్లాంను స్వీకరిస్తారని నీవు భావిస్తున్నావా? అని నన్ను అడిగాడు. అందుకు నేను అవును అని సమాధానం ఇచ్చాను. అప్పుడు ఆమిర్ మరల నాతో "అతడు ఎన్నడు ఇస్లాంను స్వీకరించడు. చివరికి ఖత్తాబ్ గాడిదా ఇస్లాంను స్వీకరించిన ఆశ్చర్యపోనవసరం లేదు కాని, అతడు మాత్రం ఇస్లాంను స్వీకరించడు." అని అన్నారు. ఉమ్మే అబ్దుల్లాహ్ మరల ఇలా తెలిపారు. ఇస్లాం పట్ల ఉమర్ రజి చూపుతున్న కఠినత్వమును, దుశ్చర్యలను చూసి బహుశా నిరాశతో ఆమిర్ అలా భావించి ఉండవచ్చును. (సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 159, బాబ్ జికర్ ఇస్లామ్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి ప్రచురణ దార్ ఇబ్నే హజమ్ బెహ్రూత్ 2009).

అంత కఠినత్వం గల వ్యక్తి ఎలా ఇస్లాంను స్వీకరించగలడు? అని ఆశ్చర్యమును వ్యక్తపర్చవచ్చును. ఈ ఘటనను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు తమదైన శైలిలో ఇలా తెలిపారు. "హజ్రత్ ఉమర్ రజికు ఇస్లాం పట్ల తీవ్ర శత్రుత్వం ఉండేది. కాని వారిలో ఆధ్యాత్మిక సామార్థ్యం కూడ ఉన్నది. అనగా వారికి ఇస్లాం పట్ల తీవ్ర ఆక్రోశం ఉన్నప్పటికి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసినప్పటికి కూడ వారి మనస్సులో ఎక్కడో కొంత మృదుత్వం మిగిలియున్నది. మొత్తానికి ముసల్మానులు అన్యారాధులు పెట్టే బాధల నుండి తప్పించుకోవడం కోసం ఎబిసీనియా వైపు చేయునట్టి మొదటి ప్రస్థానంను గూర్చి అన్యారాధులకు తెలియకుండా జాగ్రతలు తీసుకోవడం కోసం ఫజర్ నమాజ్ కంటే ముందే ప్రయాణానికి ఏర్పాట్లు చేసుకున్నారు. ఆకాలంలో మక్కా సాంప్రధాయంలో భాగంగా రాత్రివేళలో దొంగతనాలను అరికట్టడం కోసం మక్కాకు చెందిన గొప్ప గొప్ప నాయకులు రాత్రివేళలో గస్తీలు నిర్వహించేవారు. వీధులను పరిశీలిస్తుండేవారు. ఆ సాంప్రదాయం మేరకు హజ్రత్ ఉమర్ రజి కూడ రాత్రివేళలో గస్తీలు నిర్వహిస్తూ తిరుగుచుండెవారు. ఆ క్రమంలో ఒకచోట ఇంటి సామాగ్రియంతయు ప్రోగుచేయబడినట్లు కనిపించినది. అందుకు వారు ముందుకు రాగా, ఆ సామాగ్రి వద్ద ఒక అనుచరురాలు నిలబడి యున్నది. ఆ అనుచరురాలి భర్తతో హజ్రత్ ఉమర్ రజికు పరిచయం ఉన్నది. అందుకని హజ్రత్ ఉమర్ రజిఆ అనుచరురాలితో భేగం ఇదేమిటి? మీరు చాలా దూరం ప్రయాణించుటకు వెళ్ళుచున్నారని పిస్తుంది వాస్తవం ఏమిటి? అని అడిగారు. ఆ సమయంలో ఆ అనుచరురాలి భర్త అక్కడ లేకుండెను. ఒకవేళ వారు అక్కడ ఉన్నచో మక్కాకు చెందిన అన్యారాధుల బాధలు, శత్రుత్వం వలన హజ్రత్ ఉమర్ రజి ప్రశ్నకు ఏదో ఒక సమాధానం చెప్పేవాడు. అనగా వెళ్ళడం లేదని గాని, ప్రక్క గ్రామానికే వెళ్ళుచున్నామని గాని, కొన్ని రోజులు అలా వెళ్ళివస్తామని గాని చెప్పేవాడు. కాని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు మరల ఇలా తెలిపారు. ఆ అనుచరురాలికి అలాంటి ఆలోచనలు, రాలేదు. అలా సమాధానం ఇవ్వడానికి కూడ ప్రయత్నించ లేదు. ఒకవేళ మనస్సులో ఉన్నా కూడ మొత్తానికి ఆమే నిజాన్నే తెలిపినది. అనగా ఆ అనుచరురాలు ఓ ఉమర్! మేము మక్కా విడిచి వెళ్ళిపోవుచున్నాము? అని చెప్పినది. అందుకు హజ్రత్ ఉమర్ రజి మీరు మక్కాను వీడి వెళ్ళిపోవుచున్నారా? అని ఆశ్చర్యంతో అడిగారు. అందుకు ఆ అనుచరురాలు అవును , మేము మక్కాను విడిచి వెళ్ళిపోవుచున్నాము అని సమాధానం ఇచ్చింది?. అందుకు హజ్రత్ ఉమర్ రజి మీరు మక్కాను ఎందుకు విడిచి వెళ్ళుచున్నారు ? అని ప్రశ్నించగా, ఆ అనుచరురాలు ఓ ఉమర్! మేము మక్కాను ఎందుకు వదిలి వెళ్ళిపోవుచున్నాము అనగా, మీరు మీ సోదరులు మేము మక్కాలో నివసించడాన్ని ఇష్టపడడం లేదు. ఏకేశ్వరుడైన అల్లాహ్‌ను ఆరాధించుకొనుటకు మాకు ఇక్కడ స్వతంత్రత లేదు. అందుకే మేము ఈ నగరాన్ని వదిలి మరొక నగరానికి వెళ్ళుచున్నాము. హజ్రత్ ఉమర్ రజి ఆ సమయంలో ఇస్లాంను తీవ్రముగా వ్యతిరేకించేవాడే అయినను, స్వయముగా ముసల్మానులను శిక్షించుటకు ఉత్సాహంను ప్రదర్శించేవాడే అయినను, ఆ రాత్రి వేళ ఆ అనుచరురాలు మీరు మీ సోదరులు ఈ నగరంలో మేము నివసించడాన్ని ఇష్టపడడం లేదు, ఏకేశ్వరుడైన అల్లాహ్‌ను ఆరాధించుకోవాడానికి మాకు స్వతంత్రత లేదు అని సమాధానం ఇవ్వగానే హజ్రత్ ఉమర్ రజి తన ముఖమును మరోవైపు త్రిప్పుకున్నాడు. వారి సమాధానం విన్న తరువాత ఆ మహిళ పేరును ఉచ్చరిస్తూ " మంచిది ! వెళ్ళిరండి, దేవుడే మీకు తోడుగా ఉంటాడు " అని సమాధానం ఇచ్చారు. దీని ద్వారా తెలియునదేమనగా, ఆ సమాధానం విన్న తరువాత ఒకవేళ నేను నా ముఖమును ప్రక్కకు త్రిప్పుకోనిచో నాకు ఏడుపు వచ్చిన రావచ్చును అని గ్రహించారు. ఆపై అక్కడి నుండి వెళ్ళిపోసాగాడు. అంతలోనే ఆ అనుచరురాలి భర్త తిరిగి వచ్చాడు. ఉమర్ రజిఇస్లాంకు బద్ధ శత్రువు అని వారికి కూడ తెలుసు. అందుకే ఉమర్ రజి అక్కడ నిలబడి ఉండడాన్ని చూసి తమ ప్రయాణంలో తప్పకుండా ఆటంకాన్ని ఏర్పడుస్తాడని భావించారు. అందుకే వారు వెంటనే తన భార్యతో ఉమర్ రజి ఇక్కడికి ఎందుకు వచ్చాడు? అని అడిగి తెలుసుకున్నాడు. అందుకు ఆ అనుచరురాలు ఉమర్ రజి ఈ విధముగా ఇక్కడి వచ్చాడు. ఎక్కడి వెళ్ళుచున్నారు? అని ప్రశ్నించగా, నేను ఈ విధముగా సమాధానం ఇచ్చాను అని తెలిపినది. అందుకు ఆ అనుచరుడు ఉమర్ రజి ఏదైన ఆటంకంను సృష్టించవచ్చును అని ఆవేదన చెందాడు. ఈ అనుచరుడు దూరంగా నిలబడి చూస్తూ ఉండవచ్చును, బహుశా ఆ అనుచరుడు అక్కడికి రావడానికి ముందేగాని లేదా సమీపంలోకి వస్తుండగాని ఉమర్ రజి అక్కడి నుండి వెళ్ళిపోయి ఉండవచ్చును. లేకపోతే వారిని కలిసిన తరువాతయే అక్కడి నుండి వెళ్ళిపోవచ్చును. మొత్తానికి ఎలాంటి ఆటంకం కల్గించకూడదని భావించసాగారు. అంతలోనే ఆ అనుచరురాలు తన భర్తతో ఈ విధముగా విన్నవించుకున్నది. ఓనా పిన్నాన కుమారుడా!. (అరబ్ మహిళలు సాధారణముగా తమ భర్తలను ఓ పిన్నాన్న కుమారుడా! అనే పిలుచుకునేవారు.) ఉమర్ రజిఎలాంటి ఆటంకం సృష్టించకూడదని నీవు ఆలోచిస్తున్నావు. కాని నాకు మాత్రం అతడు ఏదో ఒక రోజున ఉమర్ రజి ఇస్లాంను స్వీకరిస్తాడు అని అనిపిస్తుంది. ఎందుకనగా నేను ఓ ఉమర్ రజి! మీరు మీ సోదరులు మమ్ములను ఈ నగరంలో ప్రశాంతముగా ఏకేశ్వరుడైన అల్లాహ్‌ను ఆరాధించుకోనివ్వడం లేదు అని అనగానే ఉమర్ రజి తన ముఖమును త్రిప్పుకున్నారు. అంతేగాకా మంచిది వెళ్ళిరండి!. దేవుడే మీకు తోడుగా ఉంటాడు అని కూడ అన్నాడు. అలా అంటున్నప్పుడు వారి గొంతులో నుండి సన్నని బాధ వినిపించినది. బహుశా నాకు తెలిసి వారి కన్నులలో కన్నీరు కూడ రావచ్చును. అందుకే తప్పకుండా ఒకరోజు ఉమర్ రజిఇస్లాంను స్వీకరించును .

(తఫ్సీరే కబీర్ సంపుటి 6, పుట 140-141)

హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆలు కూడ చేశారు. ఇందుకు చెందిన కొన్ని కథనాలు గలవు. హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా దుఆ చేశారు. అల్లాహుమ్మ అ ఇజ్జల్ ఇస్లామ బి అపబ్బి హాజైని ర్రజులైని ఇలైక బి అబి జహులిన్ అవ్ బి ఉమరబ్నిల్ ఖత్తాబ్. అనగా ఓ అల్లాహ్! నీవు ఈ ఇద్దరు వ్యక్తులలో అబూజహల్ మరియు ఉమర్ బిన్ ఖత్తాబ్‌లలో ఎవరిని నీవు ఎక్కువ ఇష్టపడుతావో ఆ వ్యక్తి ద్వారా ఇస్లాంకు వైభవాన్ని కల్పించుము. ఇబ్నే ఉమర్ రజి ఇలా తెలిపారు. ఆ ఇరువురు వ్యక్తులలో అల్లాహ్ తాలాకు హజ్రత్ ఉమర్ రజి చాలా అధికముగా ఇష్టముండెను. (సునన్ తిర్మిజి, అబువాబుల్ మనాకిబ్ అబి హఫ్స్ ఉమర్ బిన్ ఖత్తాబ్ హదీస్ 3681).

హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి మరల ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా దుఆ చేశారు. అల్లాహుమ్మ అయ్యిది ద్దీన బి ఉమరబ్నిల్ ఖత్తాబ్. అనగా ఓ అల్లాహ్! ఉమర్ రజి బిన్ ఖత్తాబ్ ద్వారా ఇస్లాం ధర్మానికి పటిష్టతను చేకూర్చుము.

హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హా ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా దుఆ చేశారు. అల్లాహుమ్మ అఇజ్జిల్ ఇస్లామా బి ఉమరబ్నిల్ ఖత్తాబ్ ఖాస్సతన్. ఓ అల్లాహ్ ! ప్రత్యేకించి ఉమర్ బిన్ ఖత్తాబ్ ద్వారా ఇస్లాంకు పటిష్టతను చేకూర్చుము. (ముస్తద్రిక్ లిల్ హాకిమి అలా సహియయిన్, సంపుటి 3, పుట 89, కితాబు మఅరుఫతుస్సహాబ, బాబ్ మనాకిబ్ అమీరుల్ మొమినీన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి హదీస్ సంఖ్య 4483-4485, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002).

హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించుటకు ఒక రోజు ముందు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దుఆ చేశారు. అల్లాహుమ్మ అయ్యిదిల్

ఇస్లామా బి అపబ్బి ర్రజులైని ఇలైక ఉమరబ్‌నిల్ ఖత్తాబ్ అవ్ అమరిబ్‌ని హిష్షామ్. అనగా ఓ అల్లాహ్! ఈ ఇరువురిలో ఎవరైతే నీకు చాలా ఎక్కువ ప్రీతి పాత్రులో వారి ద్వారా ఇస్లాంకు సహాకారాన్ని అందించుము. ఉమర్ బిన్ ఖత్తాబ్ లేదా అమర్ బిన్ హిష్షామ్. ఉమరబ్‌నిల్ ఖత్తాబ్ అవ్ అమరిబ్‌ని హిష్షామ్. అనగా ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి ద్వారా లేదా అమర్ బిన్ హిష్షామ్ ద్వారా. హ‌జ్రత్ ఉమర్ రజి ఇస్లాం స్వీకరించినప్పుడు హజ్రత్ జిబ్రాయీల్ అవతరించి ఇలా అన్నాడు. ఓ ముహమ్మద్! (స) ఉమర్ రజిఇస్లాంను స్వీకరించడం వలన ఆకాశ వాసులందరు ఆనందంలో మునిగి ఉన్నారు. ఇది అత్తబ్ఖాతుల్ కుబ్రాకు చెందిన కథనము. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 143, బాబ్ ఇస్లామ్ ఉమర్ రజి ప్రచురణ దారుల్ అహయా అత్తారాసుల్ అరబి బెహెరూత్ లిబ్నాన్ 1996).

హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించు విషయమును గూర్చి వివిధ రకాల కథనాలు మనకు లభిస్తున్నాయి. అందులో ఎక్కువగా హజ్రత్ ఉమర్ రజి జుల్ హజ్ మాసం నబీవ్ 6వ సంవత్సరంలో ఇస్లాంను స్వీకరించినట్లు గలదు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 204, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1990).

ఇస్లాంను స్వీకరించుటకు గల కారణాలు అనేక రకాలుగా, వివిధ హదీస్ మరియు చారిత్రక గ్రంథాలలో ఈ విధముగా గలదు. ఇస్లాంను స్వీకరించు విషయంలో సీరత్ హల్బియాకు చెందిన ఒక కథనము ఈ విధముగా గలదు. ఒకసారి అబూజహల్ ప్రజలతో ఇలా అన్నాడు. ఓ ఖురైష్ తెగకు చెందిన వారలారా! ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ విగ్రహాలను గూర్చి చెడుగా మాట్లాడుచున్నారు. మిమ్ములను అజ్ఞానులని అంటున్నారు. పైగా మీ ఆరాధకులు నరకపు ఇంధనములని ప్రచారం చేస్తున్నారు. కావున ఈ సందర్భములో నేను చేయు ప్రకటన ఏమిటనగా, ఎవరైతే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్యచేయుదురో వారికి నేను ఎరుపు మరియు నలుపు వర్ణముల కలయిక గల 100 ఒంటెలను, అదే విధముగా ఒక వెయ్యి వెండి ఔకియాలను బహుమానముగా సమర్పించుకుంటాను. ఒక ఔకియా 40 దిర్హములకు సమానం. అనగా సుమారు 126 గ్రాములు. మరి కొందరి దృష్టిలో ఇంతకన్న ఎక్కువగానే ఉంటుంది. మొత్తానికి అది చాలా ఎక్కువ ధనము. అతడు ఔకియాలను ఇస్తున్నట్లుగా ప్రకటన చేసినవి 126 గ్రాములకు లేదా అంతకన్న ఎక్కువ విలువైనవి. వాటిని బహుమానముగా ప్రకటించాడు. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఎవరైతే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయుదురో వారికి ఇంత మొత్తంలో బంగారపు ఔకియాలు, ఇంత మొత్తంలో వెండి ఔకియాలు. ఇంత మొత్తంలో కస్తూరి, ఇంత మొత్తంలో విలువైన దుస్తువులు, ఇవియే గాకుండా ఇతర వస్తువులను కూడ బహుమానముగా ఇచ్చేదను అని ప్రకటించాడు. ఆ ప్రకటన విన్న తరువాత హజ్రత్ ఉమర్ రజి నేను ఆ బహుమానమును చేజిక్కుంచుకుంటాను అని తెలుపగా, ప్రజలు కూడ ఓ ఉమర్! రజిఈ బహుమానం నీకే వర్తిస్తుంది అని ప్రోత్సహించారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి వారితో ఒక ఒప్పందమును కూడ వ్రాయించుకున్నారు. హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు. నేను ఒరలో నుండి తీసిన ఖడ్గాన్ని చేత పట్టుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం అన్వేషించసాగాను. మార్గ మధ్యలో ఒక జంతువును బలి ఇస్తున్న చోటు నుండి నేను వెళ్ళుచున్నాను. నేను ఆ జంతువు కడుపులో నుండి ఒక శబ్దాన్ని విన్నాను. ఓ ఆలే జరిహ్! (జరిహ్ బలి ఇస్తున్న జంతువు పేరు.) ఒక ప్రకటన చేయువాడు ఇలా ప్రకటిస్తున్నాడు. స్పష్టమైన పదాలలో ఆహ్వానిస్తున్నాడు. అల్లాహ్ తప్ప మరే ఆరాధ్య దైవం లేదు, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క సందేశహరులు అని సాక్ష్యమిచ్చుటకు స్వాగతిస్తున్నారు. హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు. నేను నాతోనే మాట్లాడుకుంటున్నాను. ఇందులో నన్ను ఉద్దేశించిన సందేశమే గలదు.

(సీరత్ హల్బియా సంపుటి 1, పుట 470, ....దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహెరూత్ 2002)(లుఘతుల్ హదీస్ సంపుటి 4, పుట 527).

ఒకవేళ ఈ కథనము సరైనదే అయినచో దాని అర్థం వారు ఆ సమయంలో అక్కడ ఒక దైవ స్వప్నాన్ని చూసి ఉండవచ్చును. లేదా మరే దిశలో నుండైన వారికి ఆ మాటలు వినిపించి ఉండవచ్చును.

హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించు విషయంలో లభించు కథనమే మనగా, హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు: ఒకరోజు నేను ఖానా కాబాలో ప్రదక్షణలు చేయాలనే సంకల్పంతో అక్కడికి చేరుకున్నాను. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడి నమాజ్ సల్పుచున్నారు. హుజూర్ (స) నమాజ్ సల్పుచున్నప్పుడు సిరియా వైపు ముఖ సూచికము చేస్తూ నమాజ్ సలుపేవారు. అనగా బైతుల్ ముఖద్దస్ యొక్క రాయివైపు. అనగా హుజూర్ (స) తమ మరియు సిరియా అనగా బైతుల్ ముఖద్దస్‌ల మధ్య ఖానా కాబా ఉండునట్లుగా నమాజ్ సల్పేవారు. అదే విధముగా హుజూర్ (స) హజరే అస్వద్ మరియు రుక్‌నే యమానిల మధ్య నమాజ్ సల్పేవారు. రుక్‌నే యమాని కాబా యొక్క నైరుతి దిశలో ఉంది. ఈ దిశ యమన్ వైపే ఉన్నది. ఆ ప్రాంతం గానిచో మరే ప్రాంతం నుండి కూడ బైతుల్ ముఖద్దస్ ఎదురుగా ఉండదు. మొత్తానికి హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు: నేను ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూడగానే, ఈ రోజు రాత్రి నేను ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పఠనాన్ని వింటాను, వారు ఏమి చదువుచున్నారో తెలుస్తుంది అని ఆలోచించసాగాను. మరల వారు ఇలా తెలిపారు. ఒకవేళ నేను వినడానికి నేరుగా వెళ్ళినచో బహుశా వారు వినిపించక పోవచ్చును అని భావించి, నేను హజరే అస్వద్ వైపు నుండి ఖానా కాబా పరదాల వద్దకు చేరుకొని వాటి వెనకాల నుండి నెమ్మది నెమ్మదిగా నడుస్తూ సమీపంనకు చేరుకున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ విధముగానే నమాజ్ సల్పుచున్నారు. నమాజ్‌లో ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అర్రహ్మాన్ అధ్యాయమును పఠించసాగారు. అలా నడుస్తూ నడుస్తూ చివరికి నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుకు అనగా ఏ దిశకు ముఖము త్రిప్పి నమాజ్ సల్పుచున్నారో ఆ దిశకు చేరుకున్నాను. నాకు మరియు హుజూర్ (స) మధ్యలో కాబా పరదా తప్ప మరేదియును అడ్డుగా లేకుండెను. నేను ఆ సమయంలో విన్నటు వంటి ఖుర్‌ఆన్ సూక్తుల వలన నా మనస్సు కరిగిపోయింది. ఫలితముగా నేను ఏడ్చాను, అలా మొత్తానికి నా మనస్సులో ఇస్లాం చేరిపోయింది. ఆ క్రమంలో నేను అక్కడే నిలబడి యున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ నమాజ్‌ను పూర్తి చేసి తిరిగి వెళ్ళుచున్నారు. నేను కూడ హుజూర్ (స) వెనకాల నడుస్తూ వెళు ్ళచున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుల శబ్దంను విని వెనుదిరిగి చూసి నన్ను గుర్తుపట్టారు. నేను ఏదో నష్టం కల్గిస్తాననే ఉద్దేశంతోనే హుజూర్ (స)ను అనుసరిస్తున్నాను అని హుజూర్ (స) భవించారు. అందుకు హుజూర్ (స) నన్ను మందలిస్తూ " ఓ ఇబ్నే ఖత్తాబ్! ఇంత రాత్రివేళ నీవు ఏ ఉద్దేశంతో వస్తున్నావు?" అని ప్రశ్నించారు. అందుకు నేను "అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స) మరియు వారిపై అవతరించినటు వంటి దానిని విశ్వసించుటకు వచ్చాను" అని సమాధానం ఇచ్చాను.

మనకు లభించునట్టి నాలుగవ కథనము ఈ విధముగా గలదు: హజ్రత్ ఉమర్ రజి స్వయముగా ఈ విధముగా తెలిపారు: ఒకరోజు రాత్రి నా సోదరికి పురిటి నొప్పులు వచ్చాయి. అందువలన నేను ఇంట్లో నుండి బయటికి వచ్చి దుఆ చేయడం కోసం ఖానా కాబాకు చేరుకొని కాబా పరదాలను చుట్టుకున్నాను. ఆ సమయంలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడికి వచ్చారు. హజర్ అస్వద్ సమీపంలో అల్లాహ్ తాలా అనుగ్రహించినంత వరకు నమాజ్ సల్పి తిరిగి వెళ్ళిపోయారు. ఆ సమయంలో నేను గతంలో ఎన్నడు వినలేని వాక్యములను విన్నాను. అందువలన ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి వెళ్ళుచుండగా నేను కూడ వారిని అనుసరిస్తూ ఉన్నాను. అప్పుడు హుజూర్ (స) ఎవరు నీవు? అని నన్ను ప్రశ్నించారు. అందుకు నేను ఉమర్‌ను అని సమాధానం ఇచ్చాను. అప్పుడు హుజూర్ (స) "ఓ ఉమర్! నీవు రాత్రివేళ నన్ను వదిలి పెట్టడం లేదు, పగటి వేళ నన్ను వదిలి పెట్టడం లేదు" అని మందలించారు. హుజూర్ (స) మాటలు వినగానే వారు (స) ఎక్కడనన్ను శపిస్తారో అని నేను భయపడ్డాను. అందుకే వెంటనే అష్‌హదు అన్‌ల్లా ఇలాహ ఇల్లల్లాహు వ అన్నక రసూలుల్లాహి అనగా అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవం లేదు, నిశ్చయముగా మీరు (స) అల్లాహ్ సందేశహరులు అని నేను సాక్ష్యమిచ్చాను. అందుకు హుజూర్ (స) " ఓ ఉమర్ ! నీవు నీ ఇస్లాంను గోప్యముగా ఉంచాలని భావిస్తున్నావా?" అని అడిగారు. అందుకు నేను "లేదు, ఏ దైవమైతే మిమ్ములను సత్యతో అవతరింపజేశాడో ఆ దైవం సాక్షిగా ప్రమాణం చేసి చెబుతున్నాను, నేను ఏ విధముగానైతే విగ్రహారాధకుడినని ప్రకటన చేసేవాడినో అదే విధముగా నేను ఇస్లాంను స్వీకరించిన విషయాన్ని కూడ ప్రకటన చేయుదును " అని సమాధానం ఇచ్చాను. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలాను స్తుతించుచు "ఓ ఉమర్! అల్లాహ్ తాలా నిన్ను సన్మార్గంలో నడిపిస్తూ స్థిరముగా ఉంచునుగాక!" అని దుఆల చేశారు. ఆ తరువాత హుజూర్ (స) నా చాతిపై తమ చేతిని త్రిప్పారు. నా పటిష్టమైన నిలకడ కోసం దుఆలు చేశారు. ఆ తరువాత నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద నుండి ఇంటికి వెళ్ళిపోయాను. హుజూర్ (స) కూడ తమ ఇంటికి వెళ్ళిపోయారు. (సీరతుల్ హల్బియా, సంపుటి 1, పుట 469, ... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహెరూత్ 2002)( ఫ్రాంగ్ సీరత్ పుట 135).

హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించు విషయంను గూర్చి తెల్పునట్టి 5వ మరియు ప్రముఖ కథనము గతంలో కూడ సంక్షిప్తముగా తెలియజేయడం జరిగింది. ఆ కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఈ విధముగా తెల్పినారు: ఒకరోజు హజ్రత్ ఉమర్ రజి ఖడ్గమును చేతపట్టుకొని బయటికి వచ్చాడు. మార్గమధ్యలో బనూ జుహ్‌రా తెగకు చెందిన ఒక వ్యక్తి కలసి వారి రజితో " ఓ ఉమర్! ఎక్కడికి వెళ్ళుచున్నావు? " అని అడిగెను. అందుకు హజ్రత్ ఉమర్ రజి "ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చుటకు వెళ్ళు చున్నాను" (నవూజ్ బిల్లాహ్) అని సమాధానం ఇచ్చారు. ఆ వ్యక్తి "ఒకవేళ నీవు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చినచో బనూ హాషిమ్ మరియు బనూ జుహ్‌రా తెగల వారి నుండి నిన్ను నీవు కాపాడుకోగలవా? అని మరల అడిగాడు. అందుకు హజ్రత్ ఉమర్ రజి " మీరు సాబీలైనారని నేను భావిస్తున్నాను" అని అన్నారు. మీరు అనుసరిస్తున్న ధర్మమును వీడినారని అతనిని కూడ అన్నారు. అందుకు ఆ వ్యక్తి "ఓ ఉమర్! ఇంతకంటే ఆశ్చర్య కరమైన విషయం నీకు తెల్పుచున్నాను వినుము, నేను సాబీని అయ్యానని నన్ను అంటున్నావు. కాని ఇంత కన్న గొప్ప విషయమేమనగా, నీ సోదరి మరియు నీ సోదరి భర్త ఇరువురు కూడ సాబీలైనారు. పైగా నీవు అనుసరిస్తున్న ధర్మమును వదిలి వేశారు" అని అన్నాడు. ఈ విషయం వినగానే హజ్రత్ ఉమర్ రజి వారి ఇరువురిని తిట్టుకుంటూ వారి ఇంటికి చేరుకున్నారు. ఆ ఇరువురి వద్ద ముహాజిర్ అనుచరులలో ఒకరైన హజ్రత్ ఖబ్బాబ్ రజి ఉన్నారు. హజ్రత్ ఖబ్బాబ్ రజి ప్రస్థావనలో ఈ ఘటనను వినిపించడం జరిగింది. వారు హజ్రత్ ఉమర్ రజి అలికిడి వినగానే ఇంటిలోపల దాక్కున్నారు. హజ్రత్ ఉమర్‌రజి ఇంట్లో ప్రవేశించి మీరు ఏమి చదువుచున్నారు?, మీ నుండి వస్తున్నటువంటి శబ్దాలు

ఏమిటి? అని అడిగారు. ఆ సమయంలో వారు తాహా అధ్యాయమును పఠిస్తున్నారు. అందుకు వారు మేము పరస్పరం మట్లాడుకోవడం తప్ప మరేమి చేయడం లేదు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హ|జత్ ఉమర్ రజి " మీరు మీ పూర్వీకులు ధర్మమును వీడినట్లు నాకు తెలిసింది" అని అడుగగా, అందుకు వారి భావగారు "ఓ ఉమర్! రజి సత్యం మీ ధర్మములోనే గాకుండా ఇతర ధర్మములో ఉన్నదనే నిజాన్ని నీవు ఎప్పుడైన గుర్తించావా?, సత్యంను అన్వేషించాలి కదా!, ఇతర ధర్మములో కూడ సత్యం ఉన్నదనే విషయాన్ని బహుశా నీవు ఎప్పుడైనా గుర్తించావా?" అని అడిగారు. ఆ మాటలు వినగానే హ|జత్ ఉమర్ రజి తమ బావగారిని పట్టుకొని గట్టిగా పిడిగుద్దులు గుద్దాడు. వారి రజి సోదరి తన భర్తను కాపాడుకోవడం కోసం మధ్యలోకి వచ్చింది. హ|జత్ ఉమర్ రజి ఆమేపై కూడ చేయి చేసుకున్నాడు. ఫలితముగా వారి (సోదరి) ముఖములో నుండి రక్తం కారసాగింది. అందుకు ఆమే కోపంతో "ఓ ఉమర్! ఒకవేళ సత్యం నీ ధర్మములో గాకుండా ఇతర ధర్మములో ఉన్నచో అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవం లేదని సాక్ష్యమివ్వుము, అదే విధముగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ సందేశహరులు అని కూడ సాక్ష్యాన్ని ఇవ్వుము" అని గట్టిగా సమాధానం ఇచ్చింది. అప్పుడు హ|జత్ ఉమర్ రజి ఏమి చేయలేని స్థితికి వచ్చాడు. ఆపై మీరు చదువుచున్నటు వంటి పుస్తకాన్ని నాకు కూడ ఇవ్వండి నేను కూడ చదువుతాను అని అడిగాడు. హ|జత్ ఉమర్ రజికు చదవడం వచ్చును. అందుకు వారి సోదరి "నీవు అపరిశు|భముగా ఉన్నావు, ఆ గ్రంథమును ఎవరు కూడ అపరిశు|భముగా ఉండి ముట్టుకోకూడదు, కావున వెళ్ళి స్నానం చేసి లేదా వజూ చేసుకొని రమ్ము" అని సూచించినది. హ|జత్ ఉమర్ రజి లేచి వజూ చేసుకొనివచ్చి ఆ గ్రంథ ప్రతులను చదవడం ప్రారంభించారు. అవి తాహా అధ్యాయమునకు చెందిన సూక్తులు. ఎప్పుడైతే వారు చదువుతూ చదువుతూ ఇన్ననీ అనల్లాహు లా ఇలాహ ఇల్ల అనా ఫఆబుద్‌నీ వ అఖిమిస్సలాత లిజ్రిక్రీ (తాహా: 15) అనగా నిశ్చయముగా నేను అల్లాహ్‌ను, నేను తప్ప మరే ఆరాధ్యదైవం లేదు. కావున మీరు కేవలం నన్నే ఆరాధించుము, నన్ను స్మరించుకోవడం కోసం నమాజ్‌లను స్థిరపర్చుము అనే సూక్తి వద్దకు చేరుకొని ఆ సూక్తిని చదవగానే హ|జత్ ఉమర్ రజి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కడ ఉన్నారో నాకు చెప్పండి అని కోరారు. ఈ విషయం వినగానే హ|జత్ ఖబ్బాబ్ రజియల్లాహ్ అన్‌హు కూడ ఇంట్లో నుండి బయటికి వచ్చారు. ఆపై ఇలా అన్నారు. ఓ ఉమర్! నీకు శుభవార్తను అందిస్తున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గురువారం రాత్రి చేసిన దుఆ నీపక్షంలో పూర్తిగావాలనేది నా ఆకాంక్ష. హుజూర్ (స) అల్లాహుమ్మ అఇజ్జిల్ ఇస్‌లామ బి ఉమరబ్‌నిల్ ఖత్తాబి అవ్ బి అమ్‌రిబ్‌ని హిషామిన్ అనగా ఓ అల్లాహ్! ఉమర్ బిన్ ఖత్తాబ్ లేదా అమర్ బిన్ హిషామ్‌లలో ఒకరి ద్వారా నీవు ఇస్లాంకు గౌరవాన్ని ప్రసాదించుము అని దుఆ చేశారు అని తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సమయంలో సఫా పర్వతపు అంచున ఉన్నటు వంటి గృహములో ఉన్నారు. హ|జత్ ఉమర్ రజి నడుచుకుంటూ వెళ్ళుచూ ఆ ఇంటిని చేరుకున్నారు. ఆ సమయంలో తలుపుల వద్ద హ|జత్ హంజా రజి, హ|జత్ తల్హా రజిలతో పాటు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరికొందరు అనుచరులు కూడ కాపలగా ఉన్నారు. అనుచరులు వారిని చూసి భయపడడాన్ని హ|జత్ హంజా రజి గమనించారు. ఆపై ఇలా అన్నారు. మంచిది. వచ్చింది ఉమర్‌యేనా?, ఒకవేళ సదుద్దేశంతో వచ్చినచో ఇతడు ఇస్లాంను స్వీకరించి రసూలుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లంను అనుసరించెదరు. ఒకవేళ ఇది కాకుండా మరే ఉద్దేశంతోనైన వచ్చినచో అతనిని సులువుగా హత్యచేయుదును అని అన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటిలోపల ఉన్నారు. ఆ సమయంలో హుజూర్ (స) పై దైవవాణి అవతరించుచుండెను. ఆ తరువాత హుజూర్ (స) కూడ బయటికి వచ్చి ఉమర్ రజి వద్దకు చేరుకున్నారు. వారి చాతిపై పట్టుకొని ఓ ఉమర్ ! అల్లాహ్ నిన్ను నాశనం చేయనంత వరకు మరియు నీపై భయంకరమైన శిక్షను విధించనంత వరకు మరియు వలీద్ బిన్ ముఘైరాపై శిక్ష అవతరించినట్లుగా అవతరించనంత వరకు నీవు ఇలాంటి పనులను వదలవా? అని మందలించారు. ఆపై మరల వారు (స) ఇలా దుఆ చేశారు. ఓ అల్లాహ్! ఇతడు ఉమర్ బిన్ ఖత్తాబ్, ఓ అల్లాహ్! ఈ ధర్మమునకు ఉమర్ బిన్ ఖత్తాబ్ ద్వారా గౌరవాన్ని ప్రసాదించుము. ఆ తరువాత హ|జత్ ఉమర్ రజి మీరు అల్లాహ్ సందేశహరులే అని సాక్ష్యాన్నిచ్చారు. అలా ఇస్లాంను స్వీకరించారు. ఆపై ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! ఇస్లాంను వ్యాపింపజేయుటకు బయటికి రండి అని విన్నవించుకున్నారు.

మఅమర్ మరియు జుహ్‌రిలు ఈ విధముగా ఉల్లేఖించారు. హ|జత్ ఉమర్ రజి ఆc హ|జత్ సల్లల్లాహు అలైహి వసల్లం దారే అర్కమ్‌లోకి వచ్చిన తరువాత ఇస్లాంను స్వీకరించారు. దారే అర్కమ్‌లోని ముసల్మానులు 40 మందికి చేరుకునే సమయంలో లేదా 40 మంది కంటే కొందరు ఎక్కువగా ఉన్నటువంటి స్త్రీ, పురుషుల తరువాత వారు రజి ఇస్లాంను స్వీకరించారు. దారే అర్కమ్ అనగా ఒక నూతన ముసల్మానుడైన అక్కమ్ బిన్ అర్కమ్ గారి ఇల్లు. దీనిని కేంద్రముగా చేసుకున్నారు. ఈ ఇల్లు మక్కా నుండి చివరిలో ఉన్నది. అక్కడ ముసల్మానులు ఏకమయ్యేవారు, ఆపై తమ ధర్మమును నేర్చుకునేవారు. ప్రార్థనలు వంటి చేయుటకు కేంద్రముగా పనికి వచ్చేది. ఆ కారణముగానే ఈ ఇంటిని దారే ఇస్లామ్ అని కూడ పిలుచుకునేవారు. ఈ ఇల్లు మక్కాలో మూడు సంవత్సరాల వరకు కేంద్రముగా ఉన్నది. అక్కడే మౌనంగా నమాజ్‌లు చేసుకునేవారు. ఆc హ|జత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశాలను నిర్వహించేవారు. హ|జత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించిన తరువాత అందరికి తెలుయునట్లుగా నడుచుకోసాగారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆ ఇంట్లో ముసల్మానుడైన చివరి వ్యక్తి హ|జత్ ఉమర్ రజిగారే. వారు రజి ఇస్లాంను స్వీకరించడం వలన ముసల్మానులకు చాల పటిష్టత చేకూరింది. అలా వారు దారే అర్కమ్ నుండి బయటికి వచ్చి ప్రచారం చేయడం ప్రారంభించారు.

(అత్తబ్ఖాతుల్ కు|బా సంపుటి 3, పుట 142-143, ప్రచురణ దారుల్ అహయా అత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ 1996)(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హ|జత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 129).

హ|జత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించు విషయం కొద్ది పాటి భిన్నముగా మరొకచోట ఈ విధముగా పేర్కొనబడింది. ఆ కథనములో తాహా అధ్యాయములోని ప్రారంభ సూక్తులను గూర్చి పేర్కొనడం జరిగింది. ఆ సూక్తులనే హ|జత్ ఉమర్ రజి తమ సోదరి ఇంట్లో పఠించారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 4, పుట 140, దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

హ|జత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించు విషయమును గూర్చి ఆరవ కథనము ఈ విధముగా గలదు: హ|జత్ ఉమర్ రజి ఇలా తెల్పుచున్నారు. నేను ఇస్లాంను స్వీకరించుటకు ముందు రోజులలో ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అన్వేషిస్తూ ఉండగా నాకన్న ముందుగా హుజూర్ (స) మస్జిద్‌లోకి చేరుకోవడాన్ని నేను చూశాను. నేను హుజూర్ (స) వెనకాలే నిలబడ్డాను. హుజూర్ అల్ హాఖ్ఖత్ అధ్యాయమునకు చెందిన ప్రారంభపు సూక్తులను పఠించసాగారు. నేను ఖుర్‌ఆన్ మజీద్ క్రమమును, కూర్పును చూసి ఆశ్చర్యపోయాను. అప్పుడు నేను ఇలా భావించుకున్నాను. దేవుని ప్రమాణం ఇది ఖచ్చితముగా ఒక కవి కవిత్వమే. ఖురైష్‌లు కూడ ఇలాగే అంటుండేవారు. హ|జత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. ఎప్పుడైతే నేను అలా ఆలోచించసాగానో అప్పుడే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇన్నహు ల ఖౌలు రసూలిన్ కరీం వ్వమా హువ బిఖౌలి షాఇరిన్ ఖలీలన్ మ్మా తూమినూన్ (అల్‌హాఖ్ఖత్: 41-42) వమా హువ బిఖౌలి షాఇరిన్ ఖలీలన్ మ్మా తూమినూన్ అని పఠించారు. అనగా నిశ్చయముగా ఇది గౌరవనీయుడైన ప్రవక్త వాక్యములు, ఇవి ఏ కవి కవితలు కావు, కాని చాలా తక్కువ మందిని ఈ విషయాన్ని విశ్వసిస్తారు. హ|జత్ ఉమర్ రజి మరల ఈ విధముగా తెలిపారు: మరల నేను ఇది మాం|త్రికులు, జ్యోతిష్యుల వాక్యములై ఉండవచ్చును అని ఆలోచించ సాగాను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వలా బిఖౌలి కాహినిన్ ఖలీలన్ మ్మా తజక్కరూన్ తన్‌జీలున్ మ్మిన్ రబ్బిల్ ఆలమీన్ వలౌ తఖవ్వల అలైన బఅజల్ అఖావీల ల అఖజ్‌నా మిన్‌హు బిల్ యమీన్ సుమ్మ అఖతఅనా మిన్‌హుల్ వతీన్ ఫమా మిన్‌కుం మిన్ అహదిన్ అన్‌హు హాజిజీన్ (అల్ హాఖ్ఖతు: 43-48) అనగా ఇవి ఒక సోది చెప్పువాని మాటలు కావు.మీరు ఉపదేశము పొందునది చాలా తక్కువే. సర్వలోకాల ప్రభువు వైపు నుండి ఒక అవతరణ. కొన్ని విషయాలను అతడు అంటగట్టి వుండినచో మేమతనిని తప్పక కుడి చేతితో బంధించెదము. తరువాత నిశ్చయముగా మేము అతని ప్రాణ ధమనిని కోసి వేయువారము. మీలో నుండి ఏ ఒక్కడు కూడ అలా చేయకుండా మమ్ములను ఆపువాడు లేడు. అని పఠించారు. హ|జత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు: ఆ సమయంలో నుండి ఇస్లాం నాలో గూడు కట్టుకున్నది. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 1, పుట 108-109, ముసన్నిద్ ఉమర్ బిన్ ఖత్తాబ్ హదీస్ 107, ప్రచురణ ఆముల్ కుతుబ్ బేహ్‌రూత్ 1998).

ఏడవ కథనము బుఖారిలో ఈ విధముగా గలదు: హ|జత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఈ విధముగా తెల్పుచున్నారు. హ|జత్ ఉమర్ రజి ఏదేని విషయంలో బహుశా నా ఆలోచనల ప్రకారం ఇది ఇలా జరుగును అని తెల్పినచో అది అలాగే జరుగుతుండడాన్ని నేను చూశాను. అనగా వారి ఆలోచనకు అనుగుణముగానే జరిగేది. ఒకసారి హ|జత్ ఉమర్ రజి కూర్చొని ఉండగా వారి ముందు నుండి ఒక వ్యక్తి వెళ్ళిపోయాడు. హ|జత్ ఉమర్ రజి అతనిని చూస్తూ బహుశ నా అంచనా తప్పుగాకున్నచో అతడు మూర్ఖత్వపు కాలపు ధర్మమునే ఆచరిస్తున్నాడు. లేదా అతడు ఫలానా ప్రజలకు సోది చెప్పుతాడు, కావున అతనిని నా వద్దకు తీసుకరమ్ము అని అన్నారు. కావున అతనిని వారి రజి ముందుకు తీసుకరావడం జరిగింది. అతడు వారితో ఆ విషయాన్నే అంగీకరించాడు. అతడు మరల ఇలా అన్నాడు. నేను ఈ రోజు లాంటి రోజును ఎన్నడు చూడలేదు. ఒక ముసల్మానుడిని ఇలా గౌరవ పూర్వకముగాఅహ్వానించినట్లు ఎన్నడు ఆహ్వానించ లేదు. ఆ వ్యక్తి తరువాత కాలంలో ముసల్మానుడైనాడు. హ|జత్ ఉమర్ రజి ఇలా తెలిపారు: నేను ప్రమాణ పూర్తిగా అడుగుచున్నాను కావున నాకు తెలియజేయుము అని కోరగా, ఆ వ్యక్తి ఇలా అన్నాడు. నేను మూర్ఖత్వపు కాలంలో సోది చెప్పేవాడిని. హ|జత్ ఉమర్ రజి మరల ఇలా అడిగారు. ఏదైన విచిత్రమైన విషయం నీ శక్తి నీకు తెలిపినచో మాకు కూడ వినిపించుము. అతడు సోది చెప్పేవాడు, మాం|త్రికం చేసేవాడు. కావున ఏదేని క్రొత్త విషయంను మాకు తెల్పుము ని కోరగా అతడు ఇలా వినిపించాడు: ఒకసారి నేను దారిలో ఉండగా నా వద్దకు ఒక శక్తి వచ్చినది. దానిని చూసి నేను చాలా భయపడ్డాను. ఆ జిన్నియే నాతో ఇలా అన్నది. నీవు జిన్నీలను ఎన్నడు చూడలేదా? వాటి ఆందోళనను, వాటి ఆశ్చర్యమును, మరియు ఒంటెలను, వాటి మూకుత్రాదులను, వాటిని కలవడాన్ని అని అడిగింది. హ|జత్ ఉమర్ రజి నీవు నిజాన్నే చెప్పావు. ఒకసారి నేను వారి విగ్రహాల వద్ద పడుకోగా, ఒక వ్యక్తి ఒక లేగదూడను తీసుకవచ్చాడు. అతడు దానిని కోసినాడు. అప్పుడు ఒక పిలుపు గట్టిగా వినపడింది. అంత గట్టిగా అరుస్తుండడాన్ని గతంలో ఎన్నడు నేను వినలేదు. ఆ శబ్దం ఇలా గలదు: ఓ హద్దులు దాటుతున్న శత్రువు! ఒక ప్రయోజన కరమైన మరియు శ్రేష్ఠమైన పని గలదు. ఒక మంచిని బోధించువాడు ఇలా

బోధిస్తున్నాడు. లా ఇలాహా ఇల్లల్లాహ్ అనగా నీవు కాకుండా మరెవరు కూడ ఆరాధనకు అర్హులు కారు. ఈ అలకిడి వినగానే ప్రజలు లేచి వెళ్ళిపోయారు. దీని వెనుక గల రహస్యమును తెలుసుకోనంత వరకు నేను ఇక్కడి నుండి వెళ్ళిపోను అని కూర్చొని ఉన్నాను. అంతలోనే మరల ఆ పిలుపు వినిపించింది: ఒక ప్రయోజనకరమైన, శ్రేష్టమైన పని ఉన్నది. ఒక ఉత్తముడు లా ఇలాహ ఇల్లల్లాహ్ అని పిలుస్తున్నాడు. అనగ నీవు కాకుండా మరెవరు కూడ ఆరాధనకు అర్హులు కారు. అప్పుడు నేను కూడ నిలబడిపోయాను. చాలా రోజులు గడిచిపోక ముందే అతడు ఒక ప్రవక్త అని ప్రజలు భావించసాగారు. బుఖారికి చెందిన మరికొన్ని ప్రతులలో లా ఇలాహ ఇల్లల్లాహ్‌కు బదులుగా లా ఇలాహా ఇల్లా అంత అని కూడ గలదు. ఇది బుఖారికి చెందిన కథనము. (సహి బుఖారి, కితాబుల్ మనాకిబుల్ అన్సార్, బాబ్ ఇస్లాం ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి హదీస్ 3866).

మొత్తానికి హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించు విషయంను గూర్చి అనేక రకల కథనాలు జీవిత చరిత్ర మరియు ఇస్లాం చరిత్రలో గలవు. కాని వాటి అన్నింటిలో అన్నిటి కంటే ఎక్కువ ప్రాచుర్యం పొందినది, ప్రముఖమైన కథనము హజ్రత్ ఉమర్ రజి ఖడ్గమును తీసుకొని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను నవూజ్ బిల్లాహ్ హత్యచేయుటకు బయలుదేరగా, దారిలో ఒక వ్యక్తి ముందు మీ ఇంటిని చక్కదిద్దుకో అని హెచ్చరించగా వారు రజి తమ సోదరి మరియు బావాగార్ల ఇంటికి చేరుకున్నటు వంటి కథనము. ఈ కథనమునే అధికులు విశ్వసిస్తుంటారు. అధిక చోట్ల ఈ కథనాన్నే ప్రస్తావించడం జరుగుతుంది. మొత్తానికి ఇలాంటి కథనాలు చాలా గలవు. వాటిలో కొన్నింటిని నేను మీ ముందు వినిపించాను. నేను మీ ముందు వినిపించిన కథనాలను చరిత్రకారులు, జీవిత రచయితలు సరైనవిగా భావించి తమ తమ గ్రంథాలలో పొందుపర్చుకున్నారు. ఈ కథనాలపై చాలా చర్చలు జరిగాయి. కాని అందరు సోదరి ఇంటికి వెళ్ళిన కథనమును ఆ తరువాత అక్కడి నుండి దారే అర్కమ్‌కు వెళ్ళిన కథనమును సరైనదిగా భావిస్తుంటారు. బహుశా ఇది కూడ అయి ఉండవచ్చును. హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించుటను గూర్చి తెలుపబడిన కథనాలన్నియు వాటి వాటి స్థితుల రీత్య సరైనవై ఉండవచ్చును. దీని ద్వారా తెలియునదేమనగా అనేక సందర్భాలలో హజ్రత్ ఉమర్ రజి మనస్సులో ఒక మార్పు అనేది చోటు చేసుకున్నది. కొన్ని సార్లు మనస్సును చలించునట్లు చేయు ఘటనలు కూడ సంభవిస్తాయి కాని మానవుడు తుది నిర్ణయం తీసుకోలేక పోవచ్చును. కాని చివరి నిర్ణయం తీసుకోవడం అనేది తమ సోదరి మరియు బావల ఇంటికి వెళ్ళినప్పుడు అక్కడ విన్నటు వంటి ఖుర్‌ఆన్ పారయణం ద్వారానే వారు ఇస్లాంను స్వీకరించుటకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొనునట్లు చేసింది. మొత్తానికి అల్లాహ్ తాలాయే బాగుగా ఎరుగును.

"హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించినప్పుడు వారికి 33 సంవత్సరాల వయస్సు గలదు. పైగా వారు బనూ అద్ది తెగకు నాయకులుగా వ్యవహరిస్తున్నారు. " అనగా వారు రజి బైఅత్ చేసినప్పుడు, ఇస్లాంను స్వీకరించినప్పుడు. " ఖురైష్‌లలో రాయభార కర్తవ్యమును కూడ వారే చేపట్టేవారు. పైగా వారు చాలా ప్రభావశీలురు, ధైర్య సహాసాలు గలవారు, వారు ఇస్లాంను స్వీకరించడం వలన ముసల్మానులకు చాలా బలం చేకూరింది ముసల్మానులు దారే అర్కమ్ నుండి బయటికి వచ్చి బహిరంగముగా మస్జిదే హరామ్‌లో నమాజ్ చదవడం ప్రారంభించారు. హజ్రత్ ఉమర్ రజి దారే అర్కమ్‌లో ఇస్లాంను స్వీకరించినట్టి చివరి వ్యక్తి. వారు నబ్వీ 6వ సంవత్సరం యొక్క చివరి మాసంలో విశ్వసించారు. అప్పటి వరకు మక్కాలో ముస్లిం పురుషుల సంఖ్య 40కి చేరుకున్నది. " (సీరత్ ఖాతమున్నబియ్యీన్, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి. ఎం.ఏ పుట 159).

హజ్రత్ ఉమర్ రజిను గూర్చిన మిగిలిన ప్రస్తావన ఇన్షా అల్లాహ్ నేను తరువాత ప్రస్తావించెదను.

ఇప్పుడు నేను కొంత మంది మృతుల విశిష్టతలను తెలియజేసి వారి జనాజ నమాజ్‌ను చదువించెదను. అందరి కన్న ముందుగా అహ్మద్ ముహమ్మద్ ఉస్మాన్ షబూతి గారి ప్రస్తావన చేయుదును. వీరు యమన్‌కు చెందిన ముహమ్మద్ ఉస్మాన్ షబూతి గారి కుమారులు. ఎప్రిల్ 9, 2021వ తేదిన 87 సంవత్సరాల వయస్సులో ఈజిప్ట్‌లో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

అహ్మద్ ఉస్మాన్ షబూతిగారు యమన్‌కు చెందిన అదన్ నగరంలో జన్మించారు. గౌ॥ గులాం అహ్మద్ ముబల్లిఘ్ గారు అదన్‌కు వెళ్ళినప్పుడు షబూతి గారు 14 సంవత్సరాల వయస్సులో బైఅత్ చేశారు. ఆ తరువాత వారికి జమాఅత్ అహ్మదియ్య యమన్‌లో అనేక జమాఅత్ బాధ్యతలను చేపట్టు భాగ్యము లభించినది. చాలా కాలంగా యమన్ కు సదర్‌గా సేవలందిస్తూ వస్తున్నారు. చివరికి వారికి మరణం వచ్చినది. అనగా ఆ పదవిలోనే వారు మృతి చెందారు. వారి వివాహం గౌ॥ వసీమా ముహమ్మద్ తండ్రి డాక్టర్ అహ్మద్ అద్‌ని గారితో జరిగింది. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ హాజి ముహమ్మద్ ద్దీన్ దిహ్‌ల్వీ మరియు అనుచరురాలైన హజ్రత్ హసీన బీ బీ రజియల్లాహు అన్‌హుమాల మనుమరాలు. షబూతి గారి నిఖా రబ్వాలోనే చదువించడం జరిగింది. కాని వారు పాల్గొనలేదు. మొత్తానికి వారు కేంద్రముతో అనుబంధాన్ని పెంచుకున్నారు. షబూతి గారికి రబ్వాను సందర్శించు భాగ్యము కూడ లభించినది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌ను కూడ కలుసుకున్నారు. అనుచరులను మరియు జమాఅత్ సేవకులను కూడ కలిసారు. షబూతి గారు బ్రిటన్‌కు చెందిన అనేక విశ్వవిద్యాలయాలలో నర్సింగ్ మరియు హెల్త్ మేనేజ్‌మెంట్‌లో ఉన్నతమైన విద్యను అభ్యసించారు. అంతేగాకా లెవర్ పూల్ విశ్వవిద్యాలయం నుండి హెల్త్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్ డిగ్రిని పొందారు. అదే విధముగా యమన్ సెంట్రల్ హెల్త్ విశ్వవిద్యాలయంలో డీన్ పదవితో పాటు ఆరోగ్య శాఖలో సుమారు 29 సంవత్సరాల పాటు అనేక పదవులను చేపట్టారు. మధ్య ఆసియా దేశాలలోనే గాకుండా ఇతర అనేక దేశాలలో కూడ అంతర్జాతీయ్య ఆరోగ్య సంస్థ ప్రతినిధిగా పర్యటణలు చేశారు. కొంత కాలం నుండి వారు అనారోగ్యముతో ఉన్నారు. కొన్ని నెలల క్రితమే ఈజిప్ట్‌కు వెళ్ళిపోయారు. యు.కే రావడానికి ప్రయత్నించారు. అక్కడ కూడ చికిత్స కొనసాగుచున్నది. కాని అనారోగ్యముగా అధికముగా ఉండడం వలన కొన్ని రోజులు ఆసుపత్రిలో ఉండి చివరికి ఏప్రిల్ 9వ తేదిన దేవుని సన్నిధికి చేరుకున్నారు. మృతులు వసియ్యత్ చేశారు. వారికి ఒక కుమారుడు ముహమ్మద్ షబూతి గారు ప్రస్తుతం వారు అమెరికాలో డాక్టర్‌గా సేవలందిస్తున్నారు. తోపాటు ముగ్గురు కుమార్తెలు, మనమలు, మనుమరాళ్ళు ఉన్నారు. పెద్ద కూతురు యమన్‌లో ఉన్నది. రెండవ కూతురు జర్మినిలో ఉన్నది. మూడవ కూతురు మర్వా షబూతి గారు యు.కేలోని ఎం.టి.ఏ అల్ అరబియాలో సేవలందిస్తున్నారు.

వారి కుమార్తే మర్వా షబూతి గారు ఇలా వ్రాసారు: వారు సత్యాన్నే వ్రాసారు. అనగా స్వర్గం తల్లి పాదాల క్రిందనే ఉన్నప్పటికి మేము మా తండ్రి నుండి కూడ తల్లివలే ప్రేమానురాగాలను పొందాము. ఒక విధముగా చెప్పాలంటే నేను తల్లి మరియు తండ్రి ప్రేమలో ఎలాంటి వ్యత్యాసాన్ని ఎన్నడు పొందలేదు. మరల ఇలా వ్రాసారు: మా తండ్రి గారు ధార్మికులు, స్వచ్ఛతగలవారు, ఉన్నత గుణగణాలను కల్గినవారు. ఎంతో వినయం మరియు విధేయతలతో ఉండేవారు. సహనం, సత్యత, న్యాసంలకు ప్రామాణికం, పేదలను ఆదరించువారు, మానవత్వంను ప్రేమించేవారు. ఈ లక్షణంను అనేక మంది లేఖలలో వ్రాసారు. వారితో పరిచయం ఉన్నటు వంటి ఇతరులు కూడ ఈ లక్షణాన్ని గూర్చి వ్రాసారు. తమ బాధ్యతను ఎంతో శ్రద్ధతో జాగరుకతతో నెరవేర్చేవారు. సమయ పాలనను పాటించేవారు, వాగ్దానాలను నెరవేర్చువారు, ఎక్కువగా నవాఫిల్ సల్పేవారు, ఫర్జ్ నమాజ్‌లను విధిగా సమయానుకూలంగా సల్పేవారు. మరల ఇలా వ్రాసారు: 2002లో వారికి మరియు వారి తల్లి దండ్రులకు హజ్‌చేయు భాగ్యముకూడ లభించినది.

యమన్ యొక్క తాత్కాలిక జమాఅత్ అధ్యక్షులు గౌ॥ ఖాలిద్ అలీ బసర్ గారు ఈ విధముగా వ్రాసారు: తక్కువ వినికిడి గలవారైనను, ప్రభావశీలురు. మంచి మనస్సు ఉన్నవారు, ఎల్లప్పుడు చిరునవ్వు చిందించేవారు, ధానధర్మములు చేయువారు, ఆతిథ్య మర్యాదలు చేయువారు. ప్రతి అహ్మదీయునితో ప్రేమకల్గిన తండ్రి వలే వ్యవహరించేవారు. జమాఅత్‌కు ఎప్పుడు ఏ అవసరం వచ్చిన తమ జేబులో నుండే ఖర్చు చేసేవారు. జమాఅత్ యొక్క వస్తువులు అనగా ప్రింటర్, ఫ్యాక్స్ మరియు ఇతర వస్తువులను స్వయముగా వారే కొనుగోలు చేసేవారు. నిరుపేదలు, నిస్సహాయులకు చాలా సహకరించేవారు. ప్రతి పేద అహ్మదీయుడిపై చాలా అధికముగా ఖర్చు చేసేవారు. అహ్మదీ అనాథలు, వితంతువుల పోషణ బాధ్యతలను స్వయముగా చూసుకునేవారు. యుద్ధం వలన ప్రభావితులైన ఒక కుటుంబ ఇంటి అద్దె కూడ స్వయముగా వారు తమ జేబులో నుండే చెల్లించేవారు. పెద్ద వయస్కులైనను వారు 2018లో అదన్ నుండి సనఅ వరకు 20 గంటల క్లిష్టమైన ప్రయాణంను పూర్తి చేశారు. ఆ సమయంలో సౌది దాడుల వలన ఆ మార్గం చాలా భయంకరముగా మారిపోయినది. అడుగడుగున పోలీసులు నిలిపి చెక్ చేసేవారు. పెద్ద వయస్కులైనందున వారికి నడవడం కూడ కష్టముగానే ఉండేది. వారు ఈ ప్రయాణాన్ని కేవలం సనఅ జమాఅత్ సభ్యులతో కలసి పండుగ నమాజ్ చదవడానికి, పేద కుటుంబాలకు పండుగ బహుమానాలు ఇవ్వడానికి, వారి సంతోషాన్ని పాలుపంచుకోవడానికి మాత్రమే పూర్తి చేశారు. జమాఅత్ సభ్యులందరు వారి ఆగమనంతో చాలా ఆనందించారు.

ప్రస్తావించబడుచున్న రెండవ ప్రస్తావన గౌ॥ ఖురైష్ జకా గారిది. వీరు జల్సా సాలాన కార్యాలయంలో అకౌంటెంట్‌గా సేవలందిస్తున్నారు. వీరు కూడ ఏప్రిల్ 9, 2021వ తేదినా 88 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

ఖురైష్ గారి కుటుంబంలో అహ్మదియ్యత్ వారి వీరి తాతగారు మరియు వీరి శ్రీమతి యొక్క తాత గారు హజ్రత్ ఖుర్షీద్ అలీ రజియల్లాహ్ తాలా అన్‌హు ద్వారా వచ్చింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సియాల్‌కోట్‌కు వచ్చిన సమయంలో హజ్రత్ ఖుర్షీద్ అలీ గారు 16వ సంవత్సరాల వయస్సులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్ చేయు భాగ్యమును పొందారు. ఖురైష్ జకా గారి శ్రీమతి మృతి చెందారు. వీరికి 5గురు కుమార్తెలు ఒక కుమారుడు. కుమారుడు ఖుర్‌ఆన్ హాఫిజ్. ఇక్కడ యు.కేలోనే ఉంటున్నారు. వారి కుమార్తెలలో ఒకరు పి.ఎస్ రబ్వా కార్యాలయములో సేవలందిస్తున్న మన ఒక సేవకుని శ్రీమతి. ఒక కుమార్తే మాంచెస్టర్‌లో ఉన్నది, ఒక కుమార్తే మృతి చెందినది.

1954వ సంవత్సరం నుండి వీరి జమాఅత్ సేవలు ప్రారంభించబడ్డాయి. హజ్రత్ సాహెబ్జాదాహ్ మిర్జా బషీర్ అహ్మద్ రజి సదర్ నిగ్రాన్ బోర్డ్ అద్వర్యంలో వీరు రీలింగ్ క్లర్క్‌గా సేవలందించారు. 1958 సంవత్సరం నుండి వీరు సదర్ అంజుమన్ అహ్మదియ్య రబ్వాలో సేవకులుగా పనిచేయుచున్నారు. వీరి కుమారుడు హాఫిజ్ శంషుజ్జుహా ఇలా వ్రాసారు: హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజిగారితో పని చేయు భాగ్యం మా తండ్రి గారికి దక్కినది. హజ్రత్ మియాఁ బషీర్ అహ్మద్ రజి గారి ఇంటికి వస్తూపోతు ఉండేవారు. ఒకరోజు వారి ఇంటికి వెళ్ళగా, మొదటి రోజు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు మా తండ్రిగారిని కూర్చొమన్నారు. అందుకు మా తండ్రి గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కుమారుల

ముందు నేను ఎలా కూర్చోగలను అని విన్నవించుకున్నారు. అందుకు హజ్రత్ మియాఁ బషీర్ అహ్మద్ రజి గారు అల్ అమ్రు ఫౌఖల్ అదబి అనగా ఆదేశం గౌరవ మర్యాధలపై ఆధిక్యతను కల్గి ఉంటుంది అని అన్నారు. అందుకని మా తండ్రి గారు కూర్చున్నారు. చాలా గౌరవం ఉండేది. మరల వారు ఇలా వ్రాసారు: మా తండ్రి గారు చాలా మౌనంగా ఉండేవారు. 5పూటల నమాజ్‌ను సామూహికముగా సల్పేవారు. క్రమం తప్పకుండా తహజ్జుద్ సల్పేవారు. మృతుల వైపు నుండి చందాలు చెల్లించేవారు. కుటుంబ పెద్దలను తమ వద్ద ఉంచుకొని వారికి సేవలు చేసేవారు. వారిలో కొందరు మా ఇంట్లోనే మృతి చెందారు. ఖిలాఫత్ పట్ల చాలా ప్రేమాభిమానాలు ఉండేవి. మాలో కూడ ఆ ప్రేమాభిమానాలను నెలకొల్పుటకు కూడ ప్రయత్నించారు. మరల వారు ఇలా వ్రాసారు. బాల్యంలో నన్ను తనతోపాటు నమాజ్‌కు తీసుకవెళ్ళేవారు. ఎప్పుడైన వర్తమాన ఖలీఫా నుండి ఏదేని పని చేయమని సందేశం అందినచో వెంటనే ఆ పనిని చేయుటకు సిద్ధముగా ఉండుము అని మార్గ మధ్యలోనే మాకు చెప్తుతుండేవారు. కొంత మంది పేదవారి ఇంటి ఖర్చులను కూడ వారు చెల్లించేవారు. వారి కుమార్తె అమతుస్సలామ్ ఇలా తెలిపారు: మా తండ్రి గారు తమ ఆస్తిలో నుండి కొంత భూమిని రబ్వాలోని నాసిరాబాద్‌లో ఒక మస్జిద్ నిర్మాణం కోసం సదర్ అంజుమన్ అహ్మదియ్య పేరున బహూకరించారు. సాధారణముగా ఒకమాసంలో రెండు సార్లు పవిత్ర ఖుర్‌ఆన్‌ను పూర్తి చేసేవారు. 5గురు కుమార్తెలు ఒక కుమారుడు గలడు. అందరిని బాగుగానే చదువించారు. అందరికి మంచి బుద్ధులు నేర్పించారు.

ప్రస్తావించబడుచున్న మృతులు గౌ॥ మలిక్ ఖాలిఖ్ దాద్ గారు. వీరు కెనడాకు చెందినవారు, 85 సంవత్సరాల వయస్సులో వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నాఇలైహి రాజివూన్. వీరి (తల్లి గారి తండ్రి ) తాతా గారు హజ్రత్ షేక్ నూరొద్దీన్ వ్యాపారస్తులు ఖాదియాన్ వాస్తవ్యులు మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు. మృతుని తాతా (తండ్రికి తండ్రి) గారు గౌ॥ మౌలానా దాద్ గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి గారి హస్తములో బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరు భాగ్యమును పొందారు. చాలా కాలం వరకు కరాచిలో ఒక వీధికి సదర్ గా సేవలందించు భాగ్యమును పొందారు. కెనడాలో ఆర్థిక విభాగంలో సేవలందించారు. నమాజ్ మరియు రోజాలను క్రమముగా పాటించేవారు. సానుభూతి పరులు, కరుణాతత్వం గలవారు, సాధారణ స్వభావం గలవారు, పుణ్యాత్ములు, స్వచ్ఛత స్వాభిమానం గలవారు. చందాలను చెల్లించు విషయంలో, ఆర్థిక ప్రోత్సహాకాలలో ఎల్లప్పుడు ముందు ఉండేవారు. ఖిలాఫత్ పట్ల అమితమైన అభిమానంను కల్గి ఉండేవారు. ఈ గుణాన్ని నేను కూడ వారిలో చూశాను. ఖిలాఫత్ పట్ల అసాధారణమైన అభిమానంను ప్రదర్శించేవారు. మృతుడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ప్రారంభ వసియ్యత్ వ్యవస్థలో చేరినవారు. వీరి జ్ఞాపకార్థం నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు గలరు. ఒక కుమారుడు కెనడా జాతీయ మజ్లిస్ ఆమిలాలో సభ్యులుగా సేవలందిస్తున్నారు.

ప్రస్తావించబడుచున్న మృతులు ముహమ్మద్ సలీం సాబిర్ గారు, వీరు నజారత్ అమూరే ఆమాలో సేవకులు. మార్చి 27వ తేదిన 77 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. సలీం సాబిర్ గారి కుటుంబంలో అహ్మదియ్యత్ వారి తండ్రిగారు మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులైన హజ్రత్ మియాఁ నూర్ ముహమ్మద్ గారి ద్వారా చేరుకున్నది. వీరి తండ్రి గారు ఖాదియాన్‌కు సమీపంలోని ఒక ప్రముఖ గ్రామానికి చెందినవారు. వారు 1903లో స్వయముగా ఖాదియాన్ వచ్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వసల్లం హస్తములపై బైఅత్ చేశారు. 19 మే 1962లో సదర్ అంజుమన్ అహ్మదియ్య సేవకులుగా మృతులు నియమించబడ్డారు. ఆ తరువాత 1968 లో దివాన్ కార్యాలయం నుండి ప్రైవేట్ కార్యాలయంనకు బదిలి అయ్యింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రజి గారు స్వయముగా వారిని తమ కార్యాలయం కొరకు ఎన్నుకున్నారు. ఆ తరువాత 1987 నుండి 2006 వరకు అమూరే ఆమాలో పర్యవేక్షణ అధికారిగా సేవలందించారు. అలా వారు సుమారు 59 సంవత్సరాల పాటు సేవలందించు భాగ్యమును పొందారు.

మృతులు వసియ్యత్ చేశారు. మృతుని సోదరి కుమారుడు మరియు అల్లుడు ఇలా వ్రాసారు: తహజ్జుద్ అలవాటు గలవారు, నమాజ్‌లలో సాధారణముగా, తహజ్జుద్‌లో ప్రత్యేకముగా ఎంతో బాధతో దుఆలు చేసేవారు. ఆ దుఆల వలన వారి ప్రక్కన ఉన్నటు వంటి వారి మనస్సుకూడ కరిగిపోతుంది. క్రొత్త తరాల వారికి పదే పదే వర్తమాన ఖలీఫా పట్ల విధేయత చూపించాలని బోధనలు చేసేవారు. కార్యాలయ సమయం తరువాత కూడ కార్యాలయ పనులకు సమయాన్ని కేటాయించే వారు. జమాఅత్ సభ్యుల బాధను తమ బాధను భావించేవారు. ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావించేవారు, ప్రజల సమస్యలను వర్తమాన ఖలీఫా మరియు జమాఅత్ వ్యవస్థల పట్ల చూపించే విధయతతో పరిష్కరించే మార్గాలు చూపేవారు. అనుక్షణం దరూద్ షరీఫ్ ను పఠించేవారు. ఎవరికి తెలియకుండా పేదలకు సహాయం చేసేవారు, ఇలా అనేక ప్రత్యేకతలు కల్గినవారు.

ప్రస్తావించబడు మృతులు గౌ॥ నయీమా లతీఫ్ గారిది. వీరి భర్త పేరు సాహెబ్జాదా మెహది లతీఫ్ గారు. వీరి అమెరికాకు చెందినవారు. మార్చి 10న వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

మృతురాలి భర్త సాహెబ్జాదా మెహది లతీఫ్ గారు హజ్రత్ సాహెబ్జాదా అబ్దుల్ లతీఫ్ రజి షహీద్ గారి మనుమడు. మృతురాలు 1969లో పేషావర్ విశ్వవిద్యాలయం నుండి బోటనీలో మాస్టర్ డిగ్రిని పొందారు. ఆ తరువాత పేషావర్‌కు చెందిన బోటనీ పరిశోధన కేంద్రములో డిపార్ట్‌మెంట్ ఆఫ్ రిసర్చ్‌లో పరిశోధనలు చేశారు. 1972 వరకు ఆ విశ్వవిద్యాలయంలోనే ఉన్నారు. 1970లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రజి ప్రోత్సహం మేరకు నుస్రత్ జహాఁ ఆధ్వర్యంలో జీవితాన్ని అంకితం చేశారు. వారి సోదరుడు సయీద్ మలక్ గారు కూడ నైజీరియాకు వెళ్ళినారు. 1975 వరకు అక్కడే ఉన్నారు. ఆ మధ్య కాలంలోనే వారు ఉమెన్ అరబిక్ టీచర్స్ కాలేజ్ ఘుసావులో ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టారు. 1975లో మృతురాలు అమెరికాకు వెళ్ళారు. అక్కడ కూడ వారు యునివర్సిటి ఆఫ్ నెబరస్కాలో బోటని డిపార్ట్‌మెంట్‌లో పరిశోధకురాలిగా సేవలందించారు. ఆ తరువాత వారు అక్కడి నుండి మారిలాండ్ వచ్చారు. మారిలాండ్‌లో నిరంతరంగా వారికి లజ్నా శాఖలో సేవలందించు భాగ్యమును పొందారు. అమెరికాలో నాయబ్ సదర్‌గా కూడ బాధ్యతలను చేపట్టారు. వాషింగ్‌టన్ లజ్నాకు సదారత్ బాధ్యతలు వహించారు. చాలా అభిమానించే తత్వం గలవారు, ఇతరుల బాధలను, కష్టాలను పాలుపంచుకునే వారు, మృతురాలు వసియ్యత్ చేశారు. వీరి జ్ఞాపకార్థం వీరి భర్తతో పాటు నలుగురు సోదరులు, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. వీరికి పిల్లలు ఎవరు లేరు. వీరి సోదరుడు ఒకరు అమెరికాకు నాయబ్ అమీర్‌గా సేవలందిస్తున్నారు. మరొక సోదరుడు అమెరికా దారుల్ ఖజా శాఖలో సేవలందించు చున్నారు.

ప్రస్తావించబడుచున్న మృతురాలు సఫీయా భేగం గారు, వీరి భర్త పేరు ముహమ్మద్ షరీఫ్ గారు వీరు కెనడాకు చెందినవారు. మార్చి 11వ తేదిన 80 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతురాలు మౌల్వీ చిరాఘ్ దీన్ మాజి మురబ్బీ పేషవార్‌గారి పెద్ద కూతురు. వాకెంట్‌లో చాలా కాలం పాటు సదర్ లజ్నాగా సేవలందించు భాగ్యమును పొందారు. వీరి భర్త 1993లో ఒక దుర్ఘటనలో మృతి చెందారు. భర్త మృతి చెందిన తరువాత పిల్లలను ఉన్నతమైన విధానంలో పెంచి పోషించారు. మంచి బుద్దులు నేర్పించారు. నమాజ్ మరియు రోజాలను క్రమం తప్పకుండా పాటించేవారు. తహజ్జుద్ సల్పేవారు, సహనశీలురాలు, కృతజ్ఞతురాలు, అందరితో కలసి మెలసి ఉండేవారు. మంచి మనస్తత్వం మరియు సానుభూతి పరురాలు. వసియ్యత్ వీరు 1/3 వ వంతుగా చేశారు. వీరి జ్ఞాపకార్థం నలుగురు కుమారులు ఒక కుమారుడు గలరు. వారి పిల్లలందరు ఏదో విధముగా జమాఅత్‌కు సేవలందిస్తున్నారు. అల్లాహ్ తాలా ఈ మృతులందరి పట్ల కరుణను ప్రదర్శించుగాకా!, వారి స్థాయి అంతస్థులను పెంచుగాకా!, వారిని చల్లటి చూపుతో చూడునుగాకా! ఆమీన్.

---

**1, రబ్బీ కుల్లి షైయిన్ ఖాదిముక,రబ్బీ ఫ ఆఫిజ్‌ని,వన్‌సుర్‌ని, వర్ హమ్‌ని.**

అనువాదము: ఓ నా ప్రభువా! సమస్తం నీ సేవ కొరకై ఉన్నది. ఓ నా ప్రభువా! నన్ను రక్షించుము, నాకు సహాయం అందించుము, నన్ను అనుగ్రహింపుము.

**2, రబ్బనా అఘ్‌ఫిర్‌లనా జునూబనా వ ఇస్రాఫనా ఫీ అమ్రినా వ సబ్బిత్ అఖ్‌దామనా వన్‌సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్.**

అనువాదము: ఓ మా ప్రభువు మా పాపములను మరియు మా విధి నిర్వాహన అవకతవకలను క్షమించుము. ( యుద్ధరంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము.అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము.

**3, యా రబ్బీ ఫస్‌మఅ దుఆయీ వ మజ్జిక్ ఆదాఅక వ ఆదాయీ, వఅన్‌జిజ్ వాదక, వ అన్‌సుర్ అబ్దక, వ అరినా అయ్యామకా, వ షహ్హిర్‌లనా హుసామక, వలా తజర్ మినల్ కాఫిరీన షరీరా.**

అనువాదము: ఓ నా ప్రభువా! నీవు నా ప్రార్థనలను ఆలకించుము.మరియు నీ శత్రువులను, నా శత్రువులను తూనతుకలు చేయుము.మరియు నీ వాగ్దానమును పూర్తిచేయుము. నీ భక్తులకు సహాయమును నొసంగుము. మాకు మా (శుభప్రదమైన) దినములను తిలకింపజేయుము, మా కొరకు నీవు ఖడ్గము చేత భూనుము. ధిక్కరించు వారిలో ఏ ఒక్క దుష్టిడిని వదలకుము.




**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

(2వ పేజి తరువాత) ఎవరి చేతిలో జమాఅత్‌నకు ప్రయోజనము కలుగును! ఇస్లాం ప్రగతి చెందును! అను విషయము వరకే మీ అభిప్రాయములను పరిమితం చేయగలరు. త్యాగము సమర్పించవలసిన విషయములలోనే సంధి ఏర్పడవచ్చును. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి) ఇట్లనిరి. నేను మౌల్వీ గారితో ఇట్లంటిని. వ్యక్తిగత భావముల విషయమునకు వచ్చినచో నేను నా భావములను మీ కొరకు త్యాగము చేయగలను. కాని నియమముల విషయము ఎదురైనచో తప్పదు. ఎందుకనగా నియమములను వీడుట ఎట్టి పరిస్థితిలో సబబు కాదు. మాకు, మీకు మధ్య గల భేదమేమనగా మేము ఖిలాఫత్‌ను ఒక ధార్మిక విషయముగా భావించుచు, అనివార్యమని విశ్వసింతుము. కాని మీరు ఖిలాఫత్‌ను అసమంజసమని అనలేరు ఎందుకనగా ఇప్పుడిప్పుడే మీకు ఒక ఖలీఫా బైఅత్ నుండి స్వాతంత్ర్యయము లభించినది. అనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్అవ్వల్ (రజి) బైఅత్ మీరు చేసియుండిరి. ఇప్పుడు వారు మృతి చెందిరి. ఇప్పుడు మీకు దానితో స్వాతంత్ర్యము లభించినది. మాకు ఖిలాఫత్ వద్దు, మేము ఖిలాఫత్ నుండి స్వాతంత్ర్యము పొందినారని మీరంటున్నారు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ వారితో ఇట్లనిరి. ఆరు సంవత్సరముల వరకు మీరు బైఅత్ చేసియున్నారు. ఆరు సంవత్సరముల వరకు ధర్మబద్ధమైన విషయము, తరువాత నిషేధము కాలేదు. అల్లాహ్ తాలా ఆజ్ఞతో యున్న విషయమును వీడలేము. మీ, మా పొజీషన్‌లో తేడా ఏమనగా మీరు మీ విషయమును వీడినచో ఇప్పటి వరకు ఆచరించిన దానినే మీరు ఆచరించవలసి వచ్చును. కాని మేము మా విషయమును వీడినచో అది మా విశ్వాసము, ధర్మమునకు వ్యతిరేకమగును. దానికి వ్యతిరేకంగా మేమెన్నడు ఆచరించలేదు. నేటి వరకు మీరు అనుసరించిన దారినే ఇప్పుడు కూడ అనుసరించుట న్యాయము. మమ్ములను మా ధర్మము, నియమమునకు విరుద్ధముగా చేయుటకు బలవంతము చేయకండి. హజ్రత్ మౌల్వీ ముహమ్మద్ అలీ గారితో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి) ఇట్లనిరి. జమాఅత్ ప్రగతి, ఇస్లాం స్థాపన కొరకు ఎవరు మేలు అను ప్రశ్న ఇప్పుడు మిగిలియున్నది. మీరు ఏ వ్యక్తితో ఏకీభవింతురో ఆ వ్యక్తిని మేము ఖలీఫాగా అంగీకరింతుము. అల్లాహ్ తాలా కృపానుసారము జమఅత్‌లోని అధికులు ఖిలాఫత్ వ్యవస్థ ఏర్పడాలని కోరుచుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్పష్టమైన ఆదేశము జమాఅత్ ముందుండెను. ఈ సమావేశము ఎక్కువ పొడుగైనప్పుడు మౌల్వీ ముహమ్మద్ అలీ గారు మొండిగా వ్యవహరించుచు పోయిరి. ప్రజలు తలుపులను కొడ్డడం మొదలు పెట్టి త్వరగా నిర్ణయము తీసుకొని, మా బైఅత్ తీసుకోగలరని అనిరి. మౌల్వీ ముహమ్మద్ అలీ గారితో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి) ఇంకా ఇట్లనిరి. నేను మీ సందేహములను దూరము చేసినాను, కనుక ఖలీఫా ఎవరను ప్రశ్న ఇప్పుడు మీ ముందుండవలెను తప్ప ఖలీఫా వుండాలా వద్దా అను ప్రశ్న కాదు. అందుకు మౌల్వీ గారిట్లనిరి. మీరెందుకు పట్టుబడుచున్నారో నాకు తెలుసు. ఖలీఫా ఎవరగుదురో మీకు తెలుసు. ఎవరగుదురో నాకు తెలియదని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) సమాధానమిచ్చిరి. మౌల్వీ ముహమ్మద్ అలీ గారితో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి) ఇంకా ఇట్లనిరి. మీరు ఎన్నుకొనిన వ్యక్తిపై నేను బైఅత్ చేయుదును. ఖిలాఫత్‌ను ఆశించే ప్రజలు నా మాట వింటున్నారు. కనుక వ్యతిరేకత ఎదురయ్యే ప్రశ్నే లేదు. కాని మౌల్వీ గారు నమ్ముటకు సిద్ధముగా లేకుండిరి. అందుకే నమ్మలేదు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఇంకా ఇట్లనిరి. నేను వారితో ఇట్లంటిని. మీరు నా గురించి చేయుచున్న అనుమానముల గురించి నేను మీకు నా హృదయము ఎట్లు చీల్చి చూపించగలను. ఏ త్యాగము నేను చేయగలనో దానికి నేను సిద్ధముగా యున్నాను. కొంత సమయము తరువాత ద్వారము తెరువబడెను. వారు బయటికి వచ్చిరి. అప్పుడు మౌల్వీ ముహమ్మద్ అహ్సన్ అమ్రూహి గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ (రజి) గారి పేరును సూచించిరి. మీరు బైఅత్ తీసుకోగలరని జమాఅత్ బలవంతము చేసెను. నాకు బైఅత్ పదములు కూడ గుర్తు లేవని వారనిరి. బహుశా మౌల్వీ సర్వర్ అహ్మద్ షాహ్ గారు నేను చదివింతుననిరి. అల్లాహ్ తాలా తమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాటను పూర్తి చేయుచు ద్వితీయ శక్తి కొనసాగుటలో కుట్రలు పన్నుటకు కృషి చేసిన వారి కుట్రలను విఫలము చేసెను.

| **పవిత్ర ఖుర్ఆన్ బోధనలు** | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మృతి తరువాత రెండవ సారి ప్రవక్తుత్వ విధానములో ఖిలాఫత్‌ను మరల స్థాపించెను. ఖిలాఫత్ నుండి దూరమైన వ్యక్తులు కూడ ధార్మిక, ప్రాపంచిక గొప్ప విద్యావంతులై యుండిరి. విద్యావంతులే కాక, అనుభవజ్ఞులై, ధనవంతులు, గొప్ప స్థాయి కలిగిన వారై యండిరి. అంజుమన్ సంపదను తమ అధీనములో చేసుకొని యుండిరి. అయినను వారు వరుసగా విఫలమైనారు. ద్వితీయ ఖిలాఫత్ ఎన్నుకోబడిన తరువాత మౌల్వీ గారు అక్కడి నుండి, ఖాదియాన్‌ను విడీ పోయిరి. ఈ తిరస్కృతులు ఖిలాఫత్ వ్వవస్థను అంతము చేసిన తరువాత కూడ పెద్ద పెద్ద కుట్రలు పన్నినారు. అయినను సదా విఫలమునే చవి చూసినారు. ఎందుకు? ఎందుకనగా ఖిలాఫత్‌ను కొనసాగింతునని అల్లాహ్ తాలా వాగ్దానము చేసియుండెను. వీరు అన్ని విధాలా విపలమై, ఖాదియాన్ ను వీడి పోవుచున్నప్పుడు, ఖజానాను ఖాళీ చేసిరి. వెళ్లేటప్పుడు తాలీముల్ ఇస్లాం భవనము వైపు సంజ్ఞ చేయుచు పది సం॥ల లోపు ఈ భవనములను ఆర్యులు, క్రైస్తవులు ఆక్రమించుకొందురని అనిరి.

*(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 18 పుట 72-75)*

కాని అల్లాహ్ తాలా ఎంత గొప్పగా తన వాగ్దానమును పూర్తి చేయునో చూడగలరు. ఏ విధముగా తన రసూల్ సల్లల్లాహు అలైహి వసల్లం మాటను పూర్తి చేయును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా అందించిన శుభవార్తను పూర్తి చేయడమే కాక నేటికి క్రొత్త రీతిలో పూర్తి చేయుచున్నాడు. ఆ పది సం॥లు గడిచినవి, తరువాత అనేక దశాబ్దములు కూడ గడిచినవి. నేటికి 101 సంవత్సరములు గడిచినవి. అతి కఠిన పరిస్థితులలో కూడ ఖాదియాన్ ప్రగతి చెందుచున్నది. ఇందులో దేశ విభజన కూడ యున్నది. అప్పుడు జమాఅత్ అక్కడి నుండి వెళ్లవలసివచ్చెను. త్యాగపూరిత జీవితము గడుపుటకు అక్కడ కొన్ని వందల వ్యక్తులను మాత్రమే వదలవలసివచ్చెను. ఇప్పుడైతే ఖాదియాన్‌లో క్రొత్త క్రొత్త ఆధునిక భవనములు నిర్మించబడుచున్నవి. ఒక్క పాఠశాలను ఆక్రమించుట గురించి మాట్లాడుచుండిరి. కొన్ని కోట్ల పెట్టుబడితో క్రొత్త పాఠశాలలు నిర్మించబడుచున్నవి. అల్లాహ్ తాలా కృపానుసారము అక్కడ ప్రచార కార్యక్రమములు కూడ చాలా విస్తరించినవి. ఖాదియాన్‌లో కాక ప్రపంచములోని ఇతర అనేక దేశములలో అహ్మదియ్య ఖిలాఫత్‌తో ముడిపడియున్న జమాఅత్ అనేక అంతస్తుల భవనములు అల్లాహ్ తాలా సహాయ, సహకారమునకు నిదర్శనముగా నిలుచుచున్నవి. ప్రపంచములోని ప్రతి మతస్తునికి ఇస్లాం అందమైన సందేశము అందుచున్నది. అహ్మదియ్య ఖిలాఫత్‌తో గల దైవ సహాయ సన్నివేశములను మనము ప్రతి రోజు తిలకించుచున్నాము.

అహ్మదియ్య ఖిలాఫత్‌తో ముడిపడియున్న వారికి అల్లాహ్ అందించుచున్న శుభములతో జర్మనీ కూడ ఖాళీగా లేదు. ఇప్పుడే కొద్ది రోజుల క్రితం జర్మనీలోని రెండు ఉపశాఖలు అన్సారుల్లాహ్, లజ్న ఇమాయిల్లాహ్ సంయుక్తముగా ఐదు అంతస్తుల ఒక భవనము కొనుగోలు చేసెను. 1.7 మిలియన్ లేదా 17 లక్షల యూరోలతో కొనుగోలు చేయనైనది. ఖిలాఫత్ వ్యతిరేకులు ఒక్క రూపాయి కంటే తక్కువ నగదును వదిలి, ఇప్పుడు ఈ వ్యవస్థ ఎలా కొనసాగునని హాస్యించిరి. ఆ ఖిలాఫత్‌తో సంబంధము గల ఒక దేశ రెండు ఉపశాఖలు ఒక విశాలమైన ఐదు అంతస్తుల భవనమును 19 కోట్ల రోపాయల వ్యవయముతో కొనుగోలు చేసెను. ఇప్పుడిది అల్లాహ్ అనుగ్రహము, అహ్మదియ్య ఖిలాఫత్ సహాయము కాక మరేమిటి ? ఖిలాఫత్‌తో విడిపోయిన వారి కేంద్ర వ్యవస్థ కూడ చిన్నాభిన్నమైనది. వారిలో గల సత్యస్వభావికులు లేదా వారి సంతానమునకు పశ్చత్తాపము కలిగినప్పుడు నేడు కూడ వారిలో నుండి కొందరు బైఅత్ చేసిన అహ్మదియ్య జమాఅత్‌లో ప్రవేశించి, ఖిలాఫత్ పతాకము నీడన చేరుచున్నారు.

నేడు ఇస్లాం ప్రచార కార్యము అహ్మదియ్య ఖిలాఫత్ వ్యవస్థ ఆధ్వర్యములోనే అగుచున్నది. ప్రపంచములో ఇస్లాంను అపనిందకు గురిచేయుచున్నప్పుడు ఇస్లాం అందమైన చిత్రమును అహ్మదియ్య జమాఅతే ప్రదర్శించుచున్నది. అందుకే అల్లాహ్ తాలా స్వయంగా అహ్మదియ్య ఖిలాఫత్ సత్యమును ప్రపంచముపై నిరూపించు చున్నాడు. అల్లాహ్ ఏ విధముగా జమాఅత్ సత్యముతో పాటు ఖిలాఫత్‌నకు సహక

| **పవిత్ర ఖుర్ఆన్ బోధనలు** | ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

రించునో తెలుపు కొన్ని సంఘటనలు చాలా ఆశ్చర్యకరముగా యుండును. అహ్మదియ్య జమాఅత్ సత్యమునే కాక ఖిలాఫత్‌తో సహాయ, సహకారమును కూడ అల్లాహ్ చూపుచున్నాడు. ఇతరులకు చూపుచు, సత్యస్వభావము గల వ్యక్తుల సందేహములను నివృత్తి చేయుచున్నాడు. ఒకటి రెండు సంఘటనలను నేనిక్కడ ప్రస్తావింతును.

ఆఫ్రీకాలో ఒక దేశము నైజేరియా గలదు. అక్కడి మన ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. క్రొత్తగా చేరినవారి శిక్షణ శిబిరంలో పది మంది ఇమాములతో పాటు ఒక వుగ్నా (Ougna) గ్రామ సర్పంచి కూడ హాజరైరి. ఈ శిక్షణ తరగతి ఇమామ్‌ల కొరకు నిర్వహించబడినది. ఇమామ్ బదులు మీరు స్వయముగా ఎందుకొచ్చినారని వారిని ప్రశ్నించగా వారిట్లనిరి. ఇది ఇమాముల తరగతి అని నాకు తెలుసు. కాని నిన్న రాత్రి తరగతిలో పాల్గొనవలెనని నేను ఇమామ్‌నకు సందేశము పంపగా తరగతిలో పాల్గొనుటకు అతడు నిరాకరించి, ఇట్లనెను. నగరములోని వహాబీలైన సున్నీ ఉలమాలు అహ్మదీయులు అవిశ్వాసులని నాకు చెప్పినారు. కనుక అహ్మదీయులు ఎలా అవిశ్వాసులగుదురని నాకు చాలా ఆశ్చర్యము కలుగడమే కాక తీవ్ర బాధ కలిగినది. అహ్మదీయులు అవిశ్వాసులైనచో సర్పంచిగా ప్రచారము చేయు అనుమతి వారికి నేనిచ్చినాను. కనుక నేను రెట్టింపు అవిశ్వాసుడనైతిని. అందుకే నేను రాత్రికి చాలా దుఆ చేసితిని. ఆఫ్రీకా వాసులు నిరక్షరాస్యులు, అవివేకులని కొందరందురు. గ్రామములో యుంటున్న ఈ సర్పంచి కూడ ఎక్కువ చదువుకోలేదు కావచ్చును. కాని అల్లాహ్ తాలా భయముండెను, సత్యస్వభావికులై యుండిరి. వారిట్లనిరి. నేను రాత్రి చాలా దుఆ చేయుచు అల్లాహ్‌తో మార్గదర్శనము కోరుచు నిద్రకు ఉపక్రమించితిని. రాత్రి నేను స్వప్నములో ఇట్లు చూచితిని. మొదట నా గృహములో ఆకాశము నుండి నక్షత్రములు దిగినవి. అనంతరం వాటి వెనుకనే చంద్రుడు. నేను వాటిని సమీపము నుండి చూచుచున్నాను. కాని వాటిలో కాంతి లేదు. అనంతరం అకస్మాత్తుగా ఆకాశము నుండి తెల్లటి దుస్తులు ధరించిన ఒక వ్యక్తి నా గృహములో దిగెను. గృహములో వారు దిగగానే నక్షత్రములు, చంద్రుడు అన్ని కాంతివంతమయ్యేను. గృహము మొత్తం కాంతులతో ప్రకాశించడం మొదలయ్యేను. వీరు అహ్మదీయులకు చెందిన వ్యక్తి అని నా హృదయములో గట్టిగా ఆలోచన కలిగెను. నేను ముందుకు వెళ్లి మీరు అహ్మదీయుల శిక్షకులా! ఖలీఫానా! అని అడిగితిని. ఇంతలోనే నేను నిద్ర లేచితిని. మురబ్బి గారు వారికి ఫోటోలను చూపించిరి. అల్బమ్ చూపగా నా ఫోటోపై తమ వ్రేలు పెట్టి పదే పదే ప్రమాణము చేయుచు ఆకాశము నుండి దిగుచున్నట్లు నేను వీరినే చూచినాను. వీరి రాకతోనే నా గృహము కాంతివంతమైనదని అనిరి.

గేంబియా అమీర్ (అధ్యక్షులు) ఇట్లు వ్రాసిరి. ఒక గ్రామము సాంబా బాయిన్ (Samba Mbayen)లో సందేశము అందించబడెను. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగమనము గురించి వారికి చెప్పి, జమాఅత్‌లో ప్రవేశించుటకు గల బైఅత్ నిబంధనలను వారికి వినిపించబడెను. అప్పుడు గ్రామ ఇమామ్, గ్రామ అభివృద్ధి కమిటి చైర్మన్ నిస్సంకోచముగా ఇట్లనిరి. ఇమామ్ మహ్దీ అవతరణ గురించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేసిరి. నేడు మొదటి సారి ఇమామ్ మహ్దీ అగమనము గురించి వారు వింటున్నారు. అహ్మదియ్యత్‌ను చూచినప్పటి నుండి చాలా ప్రభావితమైనారు. మరల ఇట్లనిరి. అహ్మదీయులు మాత్రమే నిజమైన ముస్లిములు. ఎందుకనగా వారి వద్ద ఖిలాఫత్ శక్తి గలదు. అది అందరిని ఒకే హారములో పొదిగెను. వారికి నా గురించి చెప్పబడినప్పుడు, చిత్రము చూపబడినప్పుడు మేము వీరిని రోజు చూస్తాము, ఈ వ్యక్తిని ప్రతి రోజు టి.వి.లో చూస్తాను. అనంతరం సుమారు 350 మంది మొత్తం బైఅత్ చేసి అహ్మదియ్య జమాఅత్‌లో ప్రవేశించిరి. పవిత్ర ఖుర్ఆన్ అనువాదమును 3 భాషలలో వారు చూచినప్పుడు అహ్మదియ్యతే నిజమైన ఇస్లాం అని అనిరి. అహ్మదీయులు చేయునట్లు ఏ వర్గమునకు అనుగ్రహము లభించడం లేదు. నిజమైన ఇస్లాం ఇదే, ఇతర మౌల్వీలు మమ్ములను మోసము చేయుచున్నారని తెలుపుచు తాము అహ్మదియ్యత్‌లో స్థిరముగా యుందుము, వెనుకడుగు వేయమని చివరలో అనిరి.

ఇప్పుడు ఇదే ప్రయాణములో ఆఖిన్ (Aachen) మస్జిద్ ప్రారంభోత్సవము సందర్భమున, హనావ్ (Hanau) మస్జిద్ ప్రారంభోత్సవము సందర్భమున వివిధ తరగతులకు చెందిన ప్రాంతీయ ప్రజలుండిరి. రాజకీయవేత్తలు కూడ యుండిరి, వ్యాపారులు కూడ యుండిరి, ఉపాధ్యాయులు, ఇతర విద్యావేత్తలు కూడ యుండిరి. స్త్రీ, పురుషులు కూడ యుండిరి. వీరిలో అనేకులు తమ అభిప్రాయములను వ్యక్తపరచిరి. ఒకరిట్లనిరి. అనేక అహ్మదీయులతో నాకు పరిచయం గలదు. ఈ పరిచయం వలన నాకు చాలా వరకు తెలుసని నేను భావించేవాడిని. కాని చెప్పిన వారికి వారిట్లు తెలిపిరి. మీ ఖలీఫా మాటలను విన్న తరువాత ఇంతకు ముందెన్నడు లేని విధముగా నేను ప్రభావితమైతిని. ఇస్లాం గురించి వాస్తవము నాకిప్పుడు సరియైన రీతిలో తెలిసినది. అది హృదయములో దిగెను. ఖిలాఫత్‌తో ముడిపడియున్నందు వల్లనే అల్లాహ్ తాలా శుభములివి.

నేనొక సాధారణ వ్యక్తిని. నా స్థితి గురించి నాకు తెలుసు. నా విశిష్టత ఏమియును లేదు. కాని అల్లాహ్ తాలా ఖిలాఫత్‌ను బలపరచునని, సహకరించునని వాగ్దానము చేసెను. నిశ్చయముగా అల్లాహ్ తాలా నిజమైన వాగ్దానముల వాడు. అతడు సదా ఖిలాఫత్‌ను బలపరచుచు, సహకరించెను. మున్ముందు కూడ చేయుచుండును. ఇన్షాఅల్లాహ్.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కూడ ఇట్లనిరి. ఈ ద్వితీయ శక్తిని అల్లాహ్ స్థాపించెను. దీని బహిర్గత దృశ్యములను మనము చూచుచున్నాము. తమ విశ్వాసములో గట్టిగా యున్నవారు సంకేతములను, సహాయములను చూచుచుందురు. కావున తమ విశ్వాసలమును దృఢపరచుము. అహ్మదియ్య ఖిలాఫత్‌తో తమ బంధమును ఏర్పరచుకొని, ఖిలాఫత్ వరమును పొందువారితో అల్లాహ్ వాగ్దానము చేసిన హక్కును చెల్లించుము. ఇస్లాం మొదటి కాలములో ప్రాపంచికము అధికమైనందున ఖిలాఫత్ వరము వెనక్కి తీసుకోబడెను. ఇప్పుడు ఇన్షాఅల్లాహ్ ఈ శుభమును అల్లాహ్ తాలా కొనసాగించును. కాని ప్రపంచముపై ధర్మమునకు ప్రాధాన్యతనిత్తుమను వాగ్దానమును పూర్తి చేయనివారు దీని నుండి దూరముందురు. ఈ నియమములను పాటించనిచో ఖిలాఫత్ బహుమానముతో అల్లాహ్ తాలా పెట్టిన బహుమానముతో దూరముందురు. ఖిలాఫత్ ద్వారా భయమును శాంతితో మార్చునని అల్లాహ్ వాగ్దానము చేసెను. కాని అల్లాహ్ హక్కును చెల్లించేవారితో వాగ్దానము చేసెను. మొదటి హక్కు - يَعْبُدُوْنَنِيْ నన్ను ఆరాధింతురు. కనుక ఈ వరముతో లబ్ధి పొందగోరినచో అల్లాహ్ ఆరాధన హక్కును చెల్లించుము. తమ ఐదు పూటల నమాజుల హక్కులను చెల్లించుము. గొప్ప రీతిలో చెల్లించు వైపు దృష్టి సారించుము. మరల ఇట్లనెను. - لَا يُشْرِكُوْنَ بِيْ شَيْـًٔا దేనిని నాకు భాగస్వామిగా చేయరు.

ఈ ప్రపంచములో ఒక వైపు మానవుని వివిధ ప్రాధాన్యతాంశములు గలవు, ఈ అభివృద్ధి చెందిన దేశములలో ప్రత్యేకముగా ఇహలోక పరుగు ఏర్పడినది. ఈ ఇహలోక వస్తువులకు కొందరు అల్లాహ్ తాలా కంటే ఎక్కువ ప్రాధాన్యతనివ్వడం మొదలు పెట్టిరి లేదా ఇచ్చుచున్నారు. ఇహలోక లబ్ధి పొందుటకు తప్పుడు, అసత్యముతో సహకారము తీసుకుంటున్నారు. ఇది కూడ ఒక రకమైన అన్యారాధనే. ఇటువంటి వ్యక్తులు ఖిలాఫత్ నుండి సరిగ్గా ప్రయోజనము పొందలేరు. ప్రచారము పొందుచున్న ఒక మిత్రుడు ఇక్కడ జర్మనీ నుండి ఉత్తరం వ్రాసెను. అతడు అన్ని విషయములతో పాటు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమును ఒప్పుకున్నాడు, బైఅత్ చేసి తమ జమాఅత్‌లో చేరమని ఆ వ్యక్తి తన మిత్రునితో అన్నప్పుడు అతడిట్లనెను. నాకు అహ్మదీయులు తెలుసు. నా చుట్టు ప్రక్కల యున్న, నా సన్నిహితులైన కొందరు  పన్ను దొంగలింతురు, అబద్ధమాడుదురు, ఇతర తప్పుడు పనులలో కూడ నిమగ్నమైయున్నారు. కాని నేను ఈ తప్పుడు పనులన్నిటిని చేయను. నేను పన్ను కూడ పూర్తిగా చెల్లింతును, ట్యాక్సి నడిపినచో దాని డబ్బులు కూడ మొత్తం చెల్లింతును. కనుక నేనెట్లు వారిలో చేరను. నేను వారి కంటే ఉత్తముడను. మీ విశ్వాసములను నేను విశ్వసింతును. ఇతని ఈ సమాధానము సరికాదు. అల్లాహ్ తాలా అతని ప్రవక్త ఆదేశమును నమ్మనందున ఇతడు స్వయముగా నిందుతుడైనాడు. మీ ముందు వాస్తవము వచ్చినను కొందరు వ్యక్తులను చూచి దానినెందుకు నిరాకరింతిరి. నీకివ్వబడిన నా ఆజ్ఞను ఎందుకు నమ్మలేదని అల్లాహ్ అనును. కాని ఇటువంటి అహ్మదీయులు తమ తప్పుడు పద్ధతుల వలన రెట్టింపు పాపమునకు

| హదీస్ వాఖ్యములు | "ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను" (అబూ దావూద్, కితాబుల్ మనాసిక్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad

దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 20, MAY 2021 Issue No. 20.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

పాల్పడుచున్నారు. తాము కూడ అల్లాహ్ తాలా శుభములతో దూరముందురు, దూరముంటున్నారు, ఇతరులను కూడ దూరము చేయుచున్నారు. ఇటువంటి వ్యక్తుల గురించి వీరు మావారనిపించుకొని మమ్ములను అపనిందకు గురి చేయువారని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను అపనిందకు గురిచేసే వ్యక్తులు వారు జారీ చేసిన ఖిలాఫత్ ప్రయోజనము నుండి ఎలా భాగము పొందగలరు. కనుక ఇటువంటి వ్యక్తులు తమ ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది. ఇదే విధముగా మీ పనులలో యున్న శుభము లేదా అల్లాహ్ తాలా మీకు పని చేయుటకు అనుగ్రహించుచున్నది ఖిలాఫత్‌తో మడిపడియున్నందుకేనని నేను పనిచేయువారికి, హోదాదారులకు కూడ చెప్పదలచితిని. దీని నుండి విడిపోయి ఎవరు కూడ దమ్మిడి పని చేయలేరు. కొన్ని పనుల మంచి ఫలితాలను ప్రపాంచిక విద్య, వివేకము, ప్రయతము వలన అని ఎవరైనా భావించినచో ఇది అతని ఊహ మాత్రమేనని గమనించవలెను. ధర్మము పేరున చేయబడు పని ఖిలాఫత్ నుండి దూరమై చేసినచో ఇసుమంత కూడ శుభము కలుగదు. విడిపోయిన వారు ఫలితము చవిచూసినారని నేనింతకు ముందే చెప్పినాను. ప్రతి రోజు వారి సంఖ్య తగ్గుచున్నది. వారి కేంద్రీకము అంతమగుచున్నది. వారి వ్యవస్థ నిర్జీవమైపోతున్నది. ఖిలాఫత్‌లో గల ప్రేమ, విధేయత ఈ అల్లాహ్ శుభములను ఆకర్షించుచున్నది, మంచి ఫలితములు వెలువడుచ్నునవి. ఇది అల్లాహ్ స్థాపించిన వ్యవస్థ అయినందున ధార్మిక ప్రగతి కొరకు ప్రతి కృషిని ఖిలాఫత్‌తో జోడించెను.

ఎవరేని పదవిదారునిలో గర్వము, అహంకారము వచ్చినచో అతడు క్షమాపణ వైపు దృష్టి సారించవలెను. అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధిలో ఉలమాల విద్య పని చేయడం లేదు, వివేకుల వివేకము పని చేయడం లేదు, ప్రాపంచిక విద్యావంతుల విద్య, నైపుణ్యము పని చేయడం లేదు. ధార్మిక విద్య కలిగిన, వివేకుని వివేకము, ప్రాపంచిక విద్యావంతుని విద్య, నిపుణుల నైపుణ్యము జమాఅత్ కార్యములలో అసాధారణ ఫలితములకు కారణమైనచో అది కేవలము అల్లాహ్ అనుగ్రహము, ఖిలాఫత్‌తో సంబంధము కలిగియున్నందుకే అగుచున్నది. ఈ సంబంధము కలిగియున్నవారితో ఆ ఫలితముల గూర్చి అల్లాహ్ వాగ్దానము కలదు, అందుకే అతడు అనుగ్రహించుచున్నాడు. ప్రాపంచికులలో, ప్రాపంచికములో నిస్సందేహముగా విద్య, వివేకము, నైపుణ్యము పనికి వచ్చును. కాని జమాఅత్‌లో యున్నవారు ప్రత్యేకముగా జమాఅత్ కార్యములలో ఉత్తమ ఫలితముల కొరకు తమను తాము ఖిలాఫత్ విధేయులుగా చేసుకోవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను క్రొత్తగా విశ్వసించిన నవయువకులు, పిల్లలు, సరియైన అవగాహన లేని వారిని ఖిలాఫత్‌తో మంచి సంబంధము ఏర్పరచి, వారికి సరియైన విషయము తెలుపుట విద్యావంతుల బాధ్యత. ఇదే విధముగా పదవిదారులు కూడ బాధ్యులే. కొందరు హోదాదారులు ఎన్నికై హోదాలు పొందుదురు కాని ధర్మము గురించి ఏమాత్రం అవగాహన యుండదు. వారు తమ పదవిని కూడ ప్రాపంచిక పదవిగా భావింతురు. నా దగ్గర ఫలానా పదవి యున్నదని నా ముందు కొందరు అన్నప్పుడు సదా వారిని నేనిట్లందును. పదవి అనకుము, సేవ అనుము, ధార్మిక సేవ చేయు అనుగ్రహము అల్లాహ్ కలిగించినచో ధార్మిక విద్యను కూడ పెంచుకొనుటకు ప్రయత్నించుము. తమ విధేయత, విశ్వసనీయతను పెంచుము. తమ నిస్వార్థపరతను కూడ పెంచుకొనుము. ఖిలాఫత్‌తో తమ బంధమును కూడ పెంచుము. మేము హోదాదారులమని తమ ప్రాముఖ్యత గురించి చెప్పే హోదాదారులు కూడ యున్నారు. కాని సం॥లో ఒక సారి ఖిలాఫత్ దినోత్సవము నిర్వహించి మేము కర్తవ్యమును పూర్తి చేసినామని భావింతురు. నేనింతకు ముందు కూడ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు సూచన ద్వారా ఖిలాఫత్‌తో సంబంధము కలగియుండాలని ఎంత శ్రద్ధ చూపాలో అంత చూపరని చెప్పియుంటిని. ఇప్పుడు నేను చెప్పిన తరువాత సభలలో ఉపన్యాసములైతే మొదలైనవి. కాని వర్తమాన ఖలీఫా ప్రవచనములను వినుము. వాటిని ఆచరించుటకు కృషి చేయుము. ఖిలాఫత్‌తో తమ బంధమును పెంచుమను విషయమును గట్టిగా సూచించవలసిన అవసరమున్నది. ఈ విషయమును గ్రహించు ప్రజలు తమ స్థితులలో కూడ అసాధారణ మార్పు గమనించుచున్నారు.

గత కొద్ది రోజుల క్రితం కెనడా నుండి వంద, అమెరికా నుండి రెండు వందల వివిధ వయస్కులైన యువకులు నాతో సమావేశమగుటకు లండన్ వచ్చిరి. వారిలో క్రొత్తగా బైఅత్ చేసినవారు కూడ యుండిరి. మూడు రోజులు యుండిరి. ఆ తరువాత వారి అభిప్రాయములు పూర్తిగా భిన్నముగా యుండెను. విచిత్రమైన వినమ్రత, విధేయత వారితో ప్రత్యక్ష్యమగుచుండెను. దానిని చూచి, విని ఆశ్చర్యము కలుగును. తిరిగిపోయిన తరువాత కూడ వారీ విషయములను తెలిపిరి, తమ స్థితుల మార్పును వ్యక్తపరచిరి. మేము నమాజులను క్రమం తప్పకుండా సలుపుతామని ప్రతిజ్ఞ చేసిరి. జమాఅత్‌తో సంబంధమును నిర్విరామంగా కొనసాగింతుమని ప్రతిజ్ఞ చేసిరి. ఖిలాఫత్‌తో తమ బంధమును పెంచుతూ పోతామని ప్రతిజ్ఞ చేసిరి. ఇంతకు ముందు వారికి ఖిలాఫత్ గురించి ఇంతగా చెప్పబడలేదు, వారికి ఇంత అనుభవము కూడ లేకుండెను. నిస్సందేహముగా భేటి అవడంతో ఇరు వైపుల నుండి ప్రేమానురాగ ఒక ప్రత్యేక భావము ఏర్పడును. కాని వివిధ సంఘటనల ఆధారముగా ఖిలాఫత్ ప్రాముఖ్యతను అడపా దడపా జమాఅత్‌లో విద్యావంతులు, హోదాదారులు ప్రస్తావించుచుండవలెను. తద్వారా విశ్వాసములలో మరింత దృఢత్వము, కాంతి ఏర్పడును. హోదాదారులు ఖిలాఫత్ ప్రతినిధుల మాటున తమ ప్రాముఖ్యతను మాత్రం వ్యక్తపరచదలతురు. ఎక్కడ హోదాదారుడు నిలబడినా నేను ఖిలాఫత్ ప్రతినిధినని అనును. ఈ పదవిదారులలో పురుషులు కూడ యున్నారు, లజ్న అధ్యక్షురాల్లు కూడ యున్నారు, పదవిదారులు కూడ యున్నారు. కాని ఖిలాఫత్‌తో బంధమును మనసులలో వేయవలసిన విధముగా వారు వేయలేదు. ఈ పదవిదారులు ఖిలాఫత్ ప్రాముఖ్యత, బంధమును దృఢపరచినచో ఆయా పదివిదారుల ప్రాధాన్యత దానంతట అదే పెరగును. ఇది విద్యావంతుల బాధ్యత. వర్తమాన ఖలీఫాకు గట్టి సహాయకులగుట మురబ్బీల, పదవిదారుల, ధార్మిక విద్య కలిగిన వారందరి బాధ్యత. తమ కర్మలను వర్తమాన ఖలీఫాకనుగుణముగా చేసుకొనుము. ఇతరులకు కూడ సూచించుము. ఒక్క సారి చెప్పగానే పని ముగిసినదని భావించుట పొరపాటు. ఈ ఉపదేశము, బంధ వ్యక్తమును పదే పదే ప్రస్తావించవలెను.

ఈ విషయము గురించి ఒక ఖుత్బాలో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు మురబ్బీలకు, విద్యావంతులకు చాలా ముఖ్యమైన ఉపదేశము చేసిరి. వారిట్లనిరి. మత వ్యాకులత, సంస్థ బాధ యున్న విశ్వాసుడు, దైవ సంస్థ మంచి పేరుతో ప్రపంచములో కొనసాగాలని ఆశించు వ్యక్తి, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో ఇస్లాంనకు గల గౌరవము మరల రావాలని, ఈ కార్యము కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రయత్నములు వృధా కాకూడదని, అసఫలం కాకూడదని, ఆలోచనపరంగా కూడ జమాఅత్ సవరణ జరగవలెనని భావించినచో ఖలీఫాకు దివారాత్రులు సహకరించుట అతని కర్తవ్యము. వివాహ సందర్భమున ఖర్జూరములు పడునని తమ జోళీలను పరచినట్లు (కొన్ని ప్రాంతములలో ఖర్జూరములు పంచే ఆచారముండును, అప్పుడు ప్రజలు తమ జోళీలను పరచుదురు) జమాఅత్ సవరణ గురించి ఖలీఫా ఏదైనా చెప్పినచో దానిని వినుము, జమాఅత్ సభ్యుల ముందు దానిని ప్రస్తావించుము. బుద్ధిహీనుడైన వ్యక్తి కూడ అర్థము చేసుకొని ధర్మమును సరియైన రీతిలో ఆచరించు విధముగా పదే పదే ప్రస్తావించుము.

*(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 18, పుట 214, 215)*

ఖిలాఫత్ ప్రవచనములను వినుటయే కాక ఆచిరించు అనుగ్రహము జమాఅత్ సభ్యులకు, విద్యావంతులకు, పదవిదారులకు కూడ అల్లాహ్ కలిగించుగాక! ఖిలాఫత్ రోజున మాత్రమే విశ్వసనీయత, వినమ్రతను వ్యక్తపరచి, ఖిలాఫత్ శుభాకాంక్షలు తెలుపుకొని తమ కర్తవ్యము పూర్తి అయినదని భావించు వారు కాకూడదు. అల్లాహ్ ఆశయము మేరకు మనము ఖిలాఫత్ బహుమానమును రక్షించువారమగునట్లు అల్లాహ్ చేయు గాక! (ఆమీన్)

☼☼☼

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz